305 528

ఉత్తమమైనది కొనండి
వాసి, ఎండకు రక్షణకు పుత్రమన్నై పదిగా అన్ని పరీక్షలలో నిలిచినది. ఎల్లప్పుడూ ఆధారపడ తగినది.
N. T. T. బ్రాండ్
టార్పాలిన్‌లు
సమీప ఏజెంటును సంప్రదించండి:
Mfgs: నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
(ప్రభుత్వ మెండరు అప్లయర్స్ మరియు కంట్రాక్టర్స్)
పోస్టు బాక్సు నం. 229, బెంగళూరు—577002. కర్ణాటక.

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
మంగళ వారం
20-2-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 315
పుటలు: 8
వెల: 30 పైసలు


నూర్పిడి యంత్రము
అత్యంత సమయంలో తక్కువ ఖర్చుతో మీ అన్ని పంటలు జొన్న, తొన్న, గోధుమ, మొక్కజొన్న మొదలగునవి నూర్పు వచ్చును. ఇదేగాక మరెన్నో ఆధునిక పరికరాలు తయారు చేయుచున్నాము. వివరాలకు: ఫోన్: 51680
కర్వన్ ఇండస్ట్రీస్
చత్రినాక, లాల్ దర్వాజా, హైదరాబాదు.

## సమాధానం చెప్పే మంత్రి రాక అసెంబ్లీలో అయోమయ స్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 19:

సభా కార్యక్రమంలోని 329 వ నిబంధన కింద ఇరిగేషన్ కోట్ ఫిక్సరీ, వాగ్దాన ఫ్యాక్టరీ నిర్మాణం గురించి, మాట్లాడిన సభ్యులు శ్రీ ఎం. వెంకటరావు మరియు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు సభాపతికి విజ్ఞప్తి చేశారు.

ఈ అంశాన్ని తాను పి. డబ్ల్యు. శాఖ మంత్రి శ్రీ మాణిక్‌రావుకు తెలుపుతాని, ఆయన వద్ద నోటీసు మరియు సభ్యుల లిఖిత పూర్వకంగా పుందని సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి అన్నారు. పాక్కుల సంధానికి నిదేశించుటంలో సభ అన్ని విషయాలు పరిశీలించి రేపు తీర్పు యివ్వగలమని సభాపతి చెప్పారు. ఈ విషయంపై పరిశ్రమల మంత్రి లేదా ముఖ్యమంత్రి సమాధానం యివ్వగలం ఉదేశంగా పుంటుందా అని విషయం కూడా పరిశీలించగలమని సభాపతి అన్నారు.

ఈ ఉదంతాన్ని బట్టి, రాష్ట్ర పురోభివృద్ధి పట్ల ప్రభుత్వాధినేతలు పట్టి లేదు కొవడం లేదనే విషయం విదిత మవుతోందని శ్రీ పోచారం అన్నారు. వాగ్దాన ఫ్యాక్టరీ కర్ణాటకకు పోతున్నట్లు వార్తలు వస్తున్నాయని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని ఆయన ప్రశ్నించారు.

ఇటువంటి సందర్భాలు పునరావృతం కాకుండా సభాపతి చర్యలు గైకొనాలని శ్రీ వెంకయ్య నాయుడు కోరారు. 329 నిబంధన కింద సభాపతి ఆదేశాలు పొంది సభలో ఈ అంశం లేవనెత్తాక, మంత్రి కానుపసభను అయోమయ స్థితిలో పెట్టారని ఆయన ఆరోపించారు.

## అసూయ చేసిన మేలు

హైదరాబాదు, ఫిబ్రవరి 19:

బాంబులో అసెంబర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి, అదే బాంకు నుంచి రు.53641 దాజేసినప్పటికీ, పొరుగువాని అసూయవల్ల పోలీసులకు చిక్కిపోయాడు.

బొంబాయి వాణిజ్య బాంకులోని అసెంబ్లరు మారుపేరుతో, బాంకు అక్కౌంటెంట్, మోడర్‌పై ఇరుల సంతకాలను పోర్జరీచేసి బోగస్ వౌచర్ ద్వారా గతవారం 6 వ తేదీన రు. 53,641 సొమ్ము చేసుకున్నాడు. తరువాత అసెంబర్ పైభుజంపై ఆ వౌచర్‌ను తొలగించాడు. ఆ రోజు సాయంత్రం ఆ వౌచర్‌ను చూస్తున్నప్పుడు క్యాషియర్ జరిగిన మోసాన్ని గ్రహించినట్టు, పోలీసులు తెలిపారు.

మోసం చేసిన భర్యాత ఆ బాంకు అధికారులు తమ కుటుంబంతో హైదరాబాదుకు తరలి వచ్చి ఒక ఆటో రిక్షా, నగలు, గడియారాలు, మరికి విలువైన వస్త్రాలు కొన్నాడు. ఇదంతా చూసి అసూయాగ్రస్తుడైన పొరుగింటి వ్యక్తి పోలీసులను హెచ్చరించాడు. పోలీసులు వేరక్షుని అరెస్టు చేసి వస్తువులను రు.21,995 సగదును స్వాధీనం చేసుకున్నారు.

## భూమిశిస్తు వ్యవస్థ సంస్కరణకు ఉన్న తాధికారసంఘ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 19

లోపభూయిష్ట లంగాపున్న పన్నుల వ్యవస్థను సంస్కరించి, భూమిశిస్తు విధింపుతో పాటు బద్ధమైన పద్ధతులను రూపొందించేందుకు సిఫార్సులు చేయడానికి, ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తున్నట్లు రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి వేటి ఉదయం శాసన సభలో ప్రకటించారు.

1978 ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (హెచ్చింపు) సవరణ బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ పన్నుల వ్యవస్థకు సమగ్ర విధానం అనుసరించేందుకు త్వరగా నివేదిక సమర్పించవలసినదని ఉన్నతాధికార సంఘాన్ని కోరినట్లని అన్నారు. ఇందుకు రుసోజ సాయంత్రంఉన్నతాధికారులతో తాను చర్చలు జరపనున్నట్లు అయన తెలియజేశారు.

5 ఎకరాలలోపు మెట భూమికల వారికి 2స్థర ఎకరాల మాగాణి భూమి కంటే తక్కువ భూమిశిస్తు మినహాయింపు యిచ్చేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తున్నప్పటికి, ప్రతిపక్షాల సవరణలు వీగిపోయిన అనంతరం బిల్లును సభవారు ఆమోదించారు. దాదాపు అన్ని సవరణలపైన ప్రతిపక్షాలు వాకౌట్ కుట్రలు పన్నారు.

ఈ చట్టం 24.11.78 తేదీనుండి అమలులోకి వచ్చే విధంగా రెవిన్యూమంత్రి ప్రతిపాదించిన అధికార సవరణను సభవారు ఆమోదించారు. మంత్రి శ్రీ జనార్దనరెడ్డి చర్చకు సమాధానమిస్తూ చిన్న, సన్నకారు రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ఈ బిల్లు తీసుకు వచ్చిందని అన్నారు. లోప భూయిష్ట లంగాపున్న ప్రస్తుత పన్నుల వ్యవస్థకు స్వస్తి చెప్పి, సహేతుకమైన విధానాన్ని రూపొందించాలని నిర్ణయించినట్లు శ్రీ జనార్దనరెడ్డి వివరించారు.

తమ సారీ అధికారంలోకి వచ్చాక 5 ఎకరాల మెట, 2స్థర ఎకరాల మాగాణిగల వ్యక్తులకు భూమి శిస్తు రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ యిచ్చిందని, కేవలం రద్దు మాత్రమే మినహాయింపునివ్వడం జరిగిందని, చెప్పడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మించి, నీటి తీరువా రద్దు చేయడం ఎలా సాధ్యమని మంత్రి వాదించారు.

నది రూపాయలలోపు భూమి శిస్తు ఇది వరకే మినహాయింపు చేయబడిందని, ఆ సందర్భంలో ఎక్కడైనా పనూలు చేసిన సందర్భాలు తమ దృష్టికి తెస్తే, అధికారులపై చర్య గైకొనగలమని రెవిన్యూమంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుత భూమి పన్నులలో తారతమ్యాలు పున్నాయని మంత్రి అంగీకరించారు.

శిస్తు వసూళ్లు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో రూపాయికి 5 పైసలు మాత్రమే వసూలు చేయవలసినదిగా ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని శ్రీ జనార్దనరెడ్డి వివరించారు.

రైతులకు పాసు పుస్తకాలు త్వరగా యివ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అయన తెలియజేశారు. జాయింట్ పట్టాల విభజనకు తహసిల్దార్‌వద్ద డిక్లరేషన్‌లేని, ఇప్పుడు యిచ్చిన పన్ను మినహాయింపును విస్తృత సన్నకారు రైతులు పొందవచ్చని శ్రీ జనార్దనరెడ్డి చెప్పారు.

శిస్తు వసూళ్లు పెరిగిందనప్పటికీ, తనిఖీ అధికారులు ఇంకా అప్పులు చేస్తున్నారని సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి ప్రస్తావించి, నిర్దుష్ట మైన పేరులు తమ దృష్టికి తెచ్చినపుడు చర్యలు గైకొనగలమని అన్నారు.

## చక్కెర ఫ్యాక్టరీల నిర్మాణానికి రు. 5 కోట్లు ఋణం: కేంద్రానికి రాష్ట్రం అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 19:

రాష్ట్రంలో నాలుగు చక్కెర కర్మాగారాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని రు. 5 కోట్ల ఋణం అభినిచ్చు రాష్ట్ర చక్కెర, చిన్న తరహా పరిశ్రమల శాఖామంత్రి శ్రీ కె. బి. నరసన్న వెల్లడించారు.

శాసనమండలిలో శ్రీ ఎం. జె. మాణిక్యరావు అడిగిన ప్రశ్నపై ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, పాలేరు, హనుమాన్ బంట్వన్, గురజాల, తెనాలి, చక్కెర కర్మాగారాల సమస్యలకు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం రు. 5 కోట్లు, అప్పుగా ఇమ్మని అడగడం జరిగిందని, తర్వాత ఆలోచిద్దామని వారు అన్నారని మంత్రి చెప్పారు.

చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే నిర్ణయం ఏమీ లేదని శ్రీ నరసన్న ప్రశ్నకు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## యు. పి. జనతా శాసన సభా పక్ష సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

కొత్త నాయకుని ఎన్నిక బుధవారం జరుగవలసిన యు. పి. జనతాశాసన సభా పక్ష సమావేశం వాయిదా పడింది.

కేంద్ర పార్లమెంటరీ బోర్డు రేపు ఉదయము ఇక్కడ సమావేశమైనపుడు సమావేశం లేదిని నిర్ణయిస్తుంది. అయితే ఈ సమావేశం సచ్చేవారం ప్రారంభంలో జరుగ వచ్చునుకుంటున్నారు.

శ్రీ రాం వరేక్ యాదవ్, శాసన సభా పక్షంలోని ఇతర వర్గాల సమావేశాన్ని వాయిదా వేయాలని కోరినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామధన్, హెగ్డే పత్రికా విలేకరులకు తెల్పారు.

కొద్దికాలం పాటైనా సరే, అంచేత కొత్త నాయకుని ఎన్నుకునే పరకటయు. పి. శాసన సభను రద్దుచేసి రాష్ట్ర పరిపాలనను విధించడం, ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌కి ఇష్టం లేదని ప్రత్యేక వర్గం నాయకుడు శ్రీ హెచ్. కె. శ్రీవాస్తవ తెల్పారు.

యు. పి. జనతా శాసన సభాపక్షం కొత్త నాయకుని ఎన్నుకోవడానికి అక్టోబర్‌లో తమకు 27వ సమావేశం కావచ్చునని శ్రీ రామ్ వరేక్ యాదవ్ చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ మధూ దండావతే అధిష్ఠాన వర్గం పరిశీలకునిగా హాజరవుతారని అయన తెల్పారు.

## పంచాయతీ ఎన్నికలు వాయిదా ప్రసక్తి లేదు: చెన్నా రెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 19:

పంచాయితీలకు, పురపాలక సంఘాల ఎన్నికల వ్యవస్థ స్వరూపం గురించి చేసిన సూచనలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

సాయంత్రం జరిగిన కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుల స్కూల్ పార్టీ సమావేశంలో దీర్ఘంగా చర్చించారు. సమావేశానికి పార్టీ నాయకుడు, ముఖ్య మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్ష పదవులకు పోటీ చేసే వారికి టికెట్లు యిచ్చే విషయం గురించి సభ్యులు తమ అభిప్రాయాలను తెలియపరిచారని, సమావేశానంతరం ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

పంచాయితీల్లో సర్పంచుల ఎన్నికలు వాయిదా వేయాలని ఒక వర్గం విన్నవించుకున్నారు. ఈ విషయం గురించి ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. ఎన్నికలు వాయిదా వేసే ప్రసక్తి లేదు అని మంత్రి స్పష్టం చేశారు.

## బీహారు ప్రత్యర్థివర్గం ధీమా

పాట్నా, ఫిబ్రవరి 19:

బీహారు జనతా పార్టీ పక్షంలో బలాబలాల ప్రదర్శన జరుగుతున్న రోజు పక్షాల పడుతుండగా ప్రతిపక్ష వర్గం వారు మొత్తం 242 మందిలో తమ బలం 175కు పెరిగినట్లు చెబుతున్నారు.

27వ తేదీన జరిగే ఈ సమావేశంలో తాము ప్రస్తుత నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ ఏ తప్పుక పడగొట్ట గలమని ప్రత్యర్థి వర్గం నాయకులు తెల్పారు.

శ్రీ ఠాకూర్ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## చైనా వియత్నాం మధ్య సంఘర్షణ ప్రపంచశాంతికి ప్రమాదం: పెకింగ్ సేనల ఉపసంహరణకై రాష్ట్రపతి విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

ఇండోచైనాలో పోరాట పరిస్థితులకు తొలి నుంచి గా వియత్నాం నుంచి చైనా తన సైనిక దళాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర పతి శ్రీ సంజీవరెడ్డి కోరారు.

చైనా, వియత్నాం సరిహద్దులో తాజా పరిణామాల పట్ల భారతదేశం తీవ్ర ఆందోళన చెందుతున్నదని రాష్ట్ర పతి అన్నారు. అంతర్జాతీయ, శాంతి సుస్థిరతలకు ఈ పరిణామాలు ప్రమాదం తెచ్చిపెట్ట వచ్చునని అయన హెచ్చరించారు.

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, రాష్ట్ర పతి, చైనా వియత్నాం ఘర్షణ గురించి భారత వైఖరిని వివరించినప్పుడు సభ్యులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

అంతర్జాతీయ పరిణామాలను సమీక్షిస్తూ, భారత విదేశాంగమంత్రి శ్రీ వాజపేయి గురించి ప్రస్తావించి, జులై 15 జనతా పార్టీ నుంచి ఇది అమలులోకి వచ్చినప్పుడు బలగాల విస్తరణకు ప్రధానంగా లాభం చేకూరుతుందని అయన అన్నారు.

తీవ్రమైన పరిణామం కారణంగా బొగ్గు, ఉక్కు, రైల్వే రంగాలకు తీవ్ర నష్టం కలిగిన 1978—79 సంలో 7—8 శాతం పారిశ్రామికాభివృద్ధి సాధించాలని ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలించవచ్చునని రాష్ట్ర పతి తెలిపారు. 1978 ఏప్రిల్—నవంబరు మధ్యకాలంలో అభివృద్ధి రేటు 8 శాతం అని, వచ్చే ఏడాదికి అభివృద్ధి లక్ష్యాలు ఇంకా నిర్ణయించలేదని అయన వివరించారు.

దేశం ఎదుర్కొన్న అవసరాలు—ఎరువులు, ఆయిల్, గ్యాసు, సిమెంటు, అల్యూమినియం వంటి సరకుల కొరత తీర్చేందుకు ఒక వ్యూహం సిద్ధమైందని రాష్ట్ర పతి చెప్పారు.

గురించి ప్రస్తావించి, జులై 15 జనతా పార్టీ నుంచి ఇది అమలులోకి వచ్చినప్పుడు బలగాల విస్తరణకు ప్రధానంగా లాభం చేకూరుతుందని అయన అన్నారు.

— వియత్నాం సరిహద్దులో ఘర్షణల గురించి ప్రస్తావించారు.

అయిదు నేల పదాలతో కూడిన రాష్ట్ర పతి ప్రసంగంలో అధికభాగం దేశీయ రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలకు కేటాయించబడింది. సభ్యులు రాష్ట్ర పతి ప్రసంగాన్ని సశ్రద్ధతంగా విన్నారు.

పూర్వం పలే అత్యాలు పూచిన బగ్గిల్ గక, కారులో రాష్ట్ర పతి పార్లమెంటు భవనానికి వచ్చారు. ఆ సమయంలో సన్నగా వర్షం పడుతున్నది. ఉపరాష్ట్ర పతి శ్రీ బి. డి. జత్తి, స్పీకర్ కె. యస్. హెగ్డే తదితరులు సంట రాగా రాష్ట్ర పతి సెంట్రల్ హాలులో ప్రవేశించారు.

మూడు నెలలు సాగే బడ్జెట్ సమావేశంలో చేపట్ట మున్న శాసన కార్యక్రమాలలో ప్రధానమైన వాటిని ప్రకటిస్తూ, ఎన్నికల వ్యవస్థ మరింత న్యాయబద్ధంగా పని చేయడానికి ఎన్నికలు చట్టాల్లో, నిర్వహణ పద్ధతుల్లో మరుపులకమైన సంస్కరణలు ప్రవేశపెట్టేందుకు సవివరమైన ప్రతిపాదనలను ప్రభుత్వం రాజకీయ పరిణామం చర్చించనుందని రాష్ట్ర పతి వెల్లడించారు.

ప్రస్తుత సమావేశంలోనే, ఎమర్జెన్సీ కాలంలో ఉన్నత రాజకీయ, ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారి నేరాలనిరూపణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు గాను బిల్లు ప్రతిపాదించడం ఏర్పడగలుతుందని అయన చెప్పారు.

రాజకీయ, ఆర్థిక శక్తి పటాన ప్రాంతం నుంచి, గ్రామ ప్రాంతాలకు మరలుతున్న ఈ సమయంలో ఈ మార్పును సమం ఎలా చక్కగా ఒడిదుడుకులు లేకుండా నిర్వహించగలమనే విషయంపై భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయం ఆధారపడి వున్నదని రాష్ట్ర పతి అభిప్రాయపడ్డారు.

దేశీయ, అంతర్జాతీయ రంగాల్లో జనతా ప్రభుత్వ విధానాలనువివరిస్తూ, లక్ష్యసాధనకు అందరము శక్తికొలదిగా పనిచేస్తే, న్యాయమైన సాంఘిక, ఆర్థిక వ్యవస్థ స్థాపించే దిశలో దేశం పురోగమించగలదని ఆశించవచ్చునని అయన అన్నారు. అభిప్రాయ భేదాలుండటం సహజమైనా, విస్తృతమైన వాదాలు, చర్చలను విడనాడి అన్నిపక్షాలు అందరూ పని చేయాలని రాష్ట్ర పతి నూచించారు.

ప్రజ్ఞ, ఆర్థిక క్రమశిక్షణ ద్వారా, ధరల స్థిరీకరణ సాధించాలని, కంట్రోళ్ళ సడలింపునకు ప్రభుత్వం గైకొన్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని రాష్ట్ర పతి చెప్పారు.

జాతీయ ఉత్పత్తి — సంపదల వ్యవస్థ పరిస్థితి గురించి ప్రస్తావించి, వియత్నాంతో సరిపడ్డు చైనా తన సైనికదళాలను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర పతి శ్రీ సంజీవరెడ్డి కోరారు.

## పార్లమెంట్ సమష్టి సమావేశం ఇం. కాం. చే బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:

పార్లమెంటు బడ్జెట్ సమావేశం ఇవాళ ప్రారంభమయింది. సంయుక్త సమావేశంలో రాష్ట్ర పతి ప్రసంగాన్ని కాంగ్రెసు (ఇం) సభ్యులు బహిష్కరించారు.

కాంగ్రెసు సభ్యులు పూర్తి సంఖ్యలో వచ్చారు. వారి నాయకుడు శ్రీ వై. బి. చవాన్ ముందు వరుసలో కూర్చున్నారు. శ్రీ రాజ నారాయన ఆకుపచ్చని తలపాగాతో వచ్చారు. అదిఅయన 'కిసాన్ సమ్మేలన్'కు విదేయులై పుస్తట్లు గుర్తు. మాజీ సైనికుడు శ్రీ బలవీర్ సింగ్ ఎర్రని తలపాగాతో వచ్చారు. ప్రధాని శ్రీ మురార్జీదేశాయి తెల్లని చాదీ దుస్తులు ధరించి వున్నారు. ఆయన ప్రక్కనే ఉపప్రధాన మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం కూర్చున్నారు.

చైనా సందర్శన ముగించుకు వచ్చిన విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వాజపేయి ఒక మూలనున్న స్థానంలో ఆసీనులయారు.

### మణిరాం బగ్గికి సభుల మందలింపు

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి ఆంగ్లంలో ప్రసంగించడం పట్ల అభ్యంతరం తెలుపుతున్న శ్రీ మణిరాం బగ్గి(బ)ని కూర్చోవలసిందిగా అన్ని పక్షాల సభ్యులు మందలింపుగా హెచ్చరించారు. ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయి, ఉపప్రధాని శ్రీ జగజీవన్ రాం, లోక్ దళ్ నాయకుడు శ్రీ చరణ్ సింగ్ తదితరులు ఆయన ప్రసంగం పట్ల అభ్యంతరం తెలుపుతున్న శ్రీ మణిరాం బగ్గి(బ)ని కూర్చోవలసిందిగా అన్ని పక్షాల సభ్యులు మందలింపుగా హెచ్చరించారు. ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయి, ఉపప్రధాని శ్రీ జగజీవన్ రాం, లోక్ దళ్ నాయకుడు శ్రీ చరణ్ సింగ్ సభ్యులను వరా గౌరవం కోరారు.

శ్రీ బగ్గి అడ్డేమణలు ఆ గొడవలో వినిపించలేదు. కాని రాష్ట్ర పతి మాత్రం, నదే.... నదే... బాగుంది" అనడం వినిపించింది. కాంగ్రెసు (ఇం) సభ్యులు తమ నిర్ణయం ప్రకారం గైరుహాజరయారు.

సరిగా 11 గంటలు కాగానే మార్షల్ గౌరవ సభ్యులు రాష్ట్ర పతిగారు అంటూ ప్రకటించారు. రాష్ట్ర పతి సభ్యుల అభివందనలు ముకుళిత హస్తాలతో స్వీకరిస్తూ లాంఛనంగా వూరేగింపుగా సెంట్రల్ హాలు దాటి వచ్చారు. చలువ రాతి వేదికపైన గల తమ ఆసనం ప్రక్కన నిలబడి పుండగా: రాయిడ చాయిద్య బృందం జాతీయ గీతం ఆలాపించింది. దంపత్య ప్రతినిధులు ఉన్నతాధికారులు తమతమ స్థానాలలో ఆసీనులయ్యారు.

### వాతావరణ పరిశీలనకు అమెరికాచే ఉపగ్రహ ప్రయోగం

వర్జిన్స్‌బెర్గ్ (వర్జీనియా) ఫిబ్రవరి 19:

అమెరికా ఆదివారంనాడు భూకక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రయోగించింది. వాతావరణాన్ని పరిశీలించేందుకుగాను ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

## చిన్న రైతుల కుశిస్తుమినహాయింపు బిల్లుపై ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 19:

5 ఎకరాల మెట, 2స్థర ఎకరాల మాగాణి గల వ్యక్తులకు అర్హులకాలైన భూమిపన్ను, సెస్సులు రద్దు చేయాలని చేసిన సూచనను రెవిన్యూమంత్రి తిరస్కరించినందుకు నిరసనగా జనతా, హూర్క్రాసు, కమ్యూనిస్టు, సి. పి. ఐ. పక్ష సభ్యులు యువాన ఉదయం శాసనసభ నుండి వాకౌటు చేశారు.

చిన్న రైతులకు వెసులుబాటు కలిగించడానికి ప్రభుత్వం సుముఖంగా లేదనీ, అధికార, ప్రతిపక్ష సభ్యులు భూమి శిస్తు హెచ్చింపు (సవరణ) బిల్లును వ్యతిరేకించినప్పటికీ, వీడ్ జారీ చేసి, మొండి వైఖరితో బిల్లును ఆమోదింప చేయాలని చూస్తున్నారని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య, సి. పి. ఐ. నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా నూరుగు సారీల సభ్యులు బిల్లు చివరి సవరణ తర్వాత సభ నుండి వాకౌటు చేశారు.

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ ఎం. ఇ. లాల్ (హూర్క్రాసు) పాల్గొంటూ 5 ఎకరాల మెట, 2స్థర ఎకరాల మాగాణిగల రైతులకు భూమిశిస్తు, సెస్సులు రద్దు చేయాలని కోరారు. మొదటి సవరణ తర్వాత బిల్లును 101—28 ఓట్ల తేడాతో సభవారు ఆమోదించారు.

ద్వితీయ సవరణలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న చర్చను ప్రారంభిస్తూ అదాయం పన్ను విషయంలోను, వర్తకులకు 25 వేల రూపాయల వ్యాపారం వరకు అమ్మకం పన్ను మినహాయింపు, రైతుల విషయం వచ్చేసరికి, ఎటువంటి సౌకర్యం కలుగజేయడం లేదని అన్నారు. చిన్నకులాలవారికి వ్యవసాయ లాభసాటి గాలేదని, వారి కుటుంబాలు గడవడమే కష్టమవుతోందని శ్రీ లచ్చన్న అన్నారు.

శ్రీయుతులు కె. వి. సిద్ధయ్య, చేవూరి శంకయ్య, వట్టే రంగారావు (జనతా) చర్చలో పాల్గొన్నారు.

చివరి సవరణం తర్వాత బిల్లుపై వోటింగ్ జరుగుతుకి, అధికార సమరణులుఆమోదించిన బిల్లు, అమోదించబడదనని, సభ కార్యక్రమంలోని 118 (2) నిబంధన నిర్వచనం చూపిస్తున్నారని, కావున బిల్లును మరలా వేయాలని జనతా సభ్యుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ధర్మసందేహం లేవనెత్తారు. అయన వాదాన్ని ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి సమర్థించారు. సభా నిర్వహణ సలహా సంఘాల సమావేశంలో ఇదివరకే సభాపతి తమకు మరలా మరలా యివ్వగలని, దానిని ధర్మసందేహాన్ని ప్రస్తావిస్తున్నట్లు అధ్యక్ష స్థానంలో వున్న ఉపసభాపతి శ్రీ కె. సజీవరెడ్డి ప్రకటించారు.

ఈ బిల్లు రాజ్యాంగంలోని 14వ అధికరణానికి విరుద్ధంగా వుందని, వ్యవహారాలను చూస్తున్నారని శ్రీయుతులు లచ్చన్న, శ్రీ వెంకయ్యనాయుడు వాదించారు.

ఆనంతరం చివరి సవరణానికి బిల్లును చేపట్టినప్పుడు ప్రతిపక్షాలు బిల్లుకు నిరసనగా సభ నుండి నిష్క్రమించారు.

## ఎం. ఎల్. ఎ. పై ఎన్నిక దావా హైకోర్టు కొట్టివేత

("ఆంధ్రపత్రిక లీగల్ కరస్పాండెంట్")
హైదరాబాద్, ఫిబ్రవరి 19:

గత శాసన సభ ఎన్నికలలో పాత పట్టం నుంచి నెగ్గిన శ్రీ కె. మోహనరావు మళ్లీ తెల్లరిని మాజీమంత్రి శ్రీలుకలాపు లక్ష్మణ దాసు దాలుపు చేసిన దరఖాస్తును హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది. గత ఎన్నికలో శ్రీ దాసుపై శ్రీ మోహనరావు నెగ్గారు.

శ్రీకాకుళం జిల్లా సాతవట్టం అసెంబ్లీ నియోజక వర్గం నుండి శ్రీ లక్ష్మణ దాసు జనతాపార్టీ అభ్యర్థిగా సోషలిస్టు 824 ఓట్ల తేడాతో పోటీపోయారు. ఇండిపెండెంటుగా నెగ్గిన శ్రీ మోహనరావు ఎన్నికను జరిగేటప్పుడు కొందరు అభ్యర్థులకు, వోటర్లకు లంచాలు ఇచ్చారని, వోటర్లను వాహనాలలో జేరవేశారని, వోట్ల లెక్కింపు సరిగా జరుగలేదని, శ్రీ లక్ష్మణదాసు తన పిటిషనులో ఆరోపించారు. ఆరోపణలు ఏమీ కూడా రుజువు కాలేదని న్యాయమూర్తి శ్రీ పి. చెన్న కేశవరెడ్డి తన తీర్పులో పేర్కొన్నారు. ఆరోపణలు కేవలం ఆరోపణలని, న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. వోటర్లకు, కొంతమంది అభ్యర్థులకు లంచాలు ఇచ్చారన్న ఆరోపణలు రుజువు కాలేదని అయిన అన్నారు.

—:o:—

## రష్యా హెచ్చరిక: చైనా అలక్ష్యం

పెకింగ్, ఫిబ్రవరి 19:

చైనా చర్య వియత్నాంతో సరిపడ్డు వియత్నామీలు పట్టాన జోక్యం కలిగించు కుంటామని రష్యా చేసిన హెచ్చరికను చైనా లక్ష్య పెట్టలేదు. నేడు పరుగున మాస్కోలో జరిగిన వియత్నాం సరిహద్దున పోరాటం కొనసాగింది. వియత్నాం "సాయుత కవ్వింపు చర్యలు సాగిస్తున్నదని, అందుకు వియత్నాంపై "శిక్షించే చర్యలు తీసుకుంటున్నామని చైనా తెల్పింది.

రష్యా మాటల పరిణామాని నిజంగా యుద్ధంలోకి దిగుతుందని తాము అనుకోవడం లేదని చైనా ఉపప్రధాని శ్రీ టెంగ్ శిఆన్ ఒక విదేశీ అతిథితో తెల్పారు.

వియత్నాం సరిహద్దులో పరిస్థితి సమీక్షించడం కోసం పెకింగ్ రేడియో తెల్పింది.

## రాజ్యాంగ సవరణ బిల్లుకు మండలి ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 19:

పార్టీలకు ఉభయ సభలలోను ఆమోదించబడిన రాజ్యాంగ 45 వ సవరణబిల్లుకు శాసన మండలిలో సోమవారం తమ ఆమోదాన్ని తెలియ పరుస్తూ తీర్మానాన్ని చేసినది. సభా నాయకుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ ఆమోదకు తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ జా పూడి యజ్ఞనారాయన తీర్మానాన్ని బలపరుస్తూ శాసన సభ్యుల మండలి సభ్యుల హక్కులను సమర్థించారు. శ్రీ కె. ఎల్. నరేంద్ర అధ్యక్ష పతి పరిశీలనకు ఆమోదం ఉంటుందని వారు తెలిపారు. శ్రీ మోహనారి పరిపాలనాధ్యక్షుడు నిరంతరం అభివృద్ధిని తాము ఎదిరిస్తామన్నారు. శ్రీ పి. జగన్నాథ, శ్రీ కె. కేశవరావు తీర్మానాన్ని బలపరచారు.

తీర్మానంపై చర్చలలో శ్రీ కె. ఎల్ నరేంద్ర, శ్రీ బాలసుబ్రహ్మణ్యరావు తలుపడ్డగా ఉన్నారు.

## నేషనలిస్ట్ పార్టీకి పూర్తి మెజారిటీ

ఢాకా, ఫిబ్రవరి 19:

బాంగ్లాదేశ్ పాలకపక్షం బాంగ్లాదేశ్ జాతీయ పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది. మొత్తం 330 స్థానాలలో ఇంతవరకు 203 స్థానాలు బాంగ్లాదేశ్ పక్షానికి పార్టీ గెల్చుకున్నది.

—:o:—

## జగజీవన్

[illegible]

ప్రకటన

[illegible]

(సంతకం)

పి. [illegible], త్రిరామరావు [illegible]

[illegible]

[illegible] తేది 19.2.1979.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి



భారత తంతి తపాలా శాఖ

టెండరు నోటీసు

స్థానికంగా బాలీ ఫ్లాండ్ లెటర్ కార్డులు ముద్రించి ఇవ్వుటకై శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యన్, డైరక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (తంతి) పోస్ట్ మాస్టర్—జనరల్ వారి కార్యాలయము, ఆంధ్ర సర్కిల్, హైదరాబాదువారిచే సీలు చేసిన టెండర్లు రిజిస్టర్డ్ పోస్టు లో ది. 27.2.1979 మ. 1 గం. వరకు కోరబడుచున్నది. సదరు టెండర్లు అదే దినమున సా. 4 గం. లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లకై అర్థరూపేణా పోస్టు మాస్టర్ జనరల్ వారి కార్యాలయము, హైదరాబాదు లేదా మూసారం టెండింగ్ పోస్టల్ స్టోర్సు డిపో, హైదరాబాదు / గుంటూరు / విజయవాడనుండి పొందవచ్చు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ, హైదరాబాద్

Lr. No. 200-H2/79. తేది : 31—1—1979.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందలి పశు సంవర్ధకశాఖ అధీనములకు 1979—80 సంవత్సరమునందు సెటరిసరి మరియు క్షయలిసు పిండోత్పత్తి సామగ్రిని సప్లయి చేయుటకై తయారు దారులు, వారి అధికార పూర్వకమైన పంపిణీ దారులు, గుర్తింపబడిన డీలర్లు, ఏజెంట్లు, మరియు స్టాకిస్టులనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. అవసరము పేరు. సెరోప్రోటీన్లు, బోటి నులర్ డీనేచర్డ్, సెమినిఫెరస్ ట్రైకైనెస్, మెరిటిసర్ బ్యాక్టీరియాస్, ఫస్ట్రిలేసన్ ఆఫ్ సెల్స్, ఇంట్రోడ్యూస్, నెగ్నిటివ్ పశువులు, ఆర్టిఫిషియల్ వజినాస్, సిరంజులు, గ్లాసు సామగ్రి అంటుటకు, థర్మస్ ఫ్లాస్కులు, ఎనామిల్ పాత్రలు, రబ్బరు తొడుగులు, బ్రాండింగ్ రాడ్స్, ఇంకు వగైరాలు వంటి సెటరిసరి మరియు క్షయలిసు పిండోత్పత్తి సామగ్రి.
2. కాంట్రాక్టు కాలము— 1—4—1979 నుండి 31—3—1980.
3. టెండరు డాక్యుమెంట్ల విలువ. రు. 10.45 (అయ్యరూపాయలు పన్ను చేరి)
4. ధరావత్తు సొమ్ము— రు. 1,000.00.
5. టెండర్లు అందుకొనే ఆఖరు తేది, మరియు సమయము :— 30—3—1979 మధ్యాహ్నము 2.00 గంటల వరకు.
6. టెండర్లు తెరువబడు, తేదీ, సమయము —30—3—1979 నాడు మధ్యాహ్నం 3.00 గంటలవరకు.

టెండర్లు యితరులకు చూపబడవు. సెటరిసరి, మరియు క్షయలిసు పిండోత్పత్తి సామగ్రికి సంబంధించిన టెండరు డాక్యుమెంట్లు మరియు ఇతర వివరములు రోళ్ళిచ్చుటగాని, లేదా మనిషూర్లరుద్వారా చెల్లించి, డైరెక్టర్ ఆఫ్ వెటరినరీ హస్బండ్రీ, ఏ. పి. — హైదరాబాద్ వారి కార్యాలయమునుండి కార్యాలయము పనిచేయు వేళలయందు పొందవచ్చును.

అతితక్కువ టెండరును అంగీకరించవలెనను నియమమును కాదు బట్టులు కాకుండుటకు, ఏ కారణమును తెలియజేయకనే ఏ టెండరునైనను లేదా, అన్ని టెండర్లనూ తిరస్కరించుటకు, లేదా ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లనూ పాక్షికంగా అంగీకరించుటకు డైరెక్టర్ అధీనమైన హస్బండ్రీ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారు అధికారమును గలిగియున్నారు.

టెండర్లు లఖదుకొనే పోస్టుకు డైరెక్టర్ ఆఫ్ ఏనిమల్ హస్బండ్రీ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారు బాధ్యులుకారు.

(సం) వి. నారాయణరావు,
డైరెక్టర్ ఆఫ్ ఏనిమల్ హస్బండ్రీ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—500004.

DGIPR No. 175/advt/79


# ఆర్ఎస్ఎస్. పై యాదవ్ ఆంక్ష విధించటం సక్రమమే: అరసు

జైపూర్, ఫిబ్రవరి 19: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం వారి కార్యకలాపాలపై ఆంక్ష విధిస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌నరేష్ యాదవ్ తీసుకున్న చర్య సరియైనదేనని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు అన్నారు.

శ్రీ యాదవ్ అధికారంలో వున్నా లేక పోయినా ఆయన చేసిన పని సక్రమమైనదని అని శ్రీ అరసు అన్నారు.

కర్ణాటకలో ఆర్. ఎస్. ఎస్.కు ఎంత మాత్రం బలం లేదనీ, ఏదైనా వున్నా అది గణనీయం తగినదిగా కాదనీ ఆయన వివరించారు.

ఉత్తరప్రదేశ్‌లో సృష్టించిన సమస్యలు ఆర్. ఎస్. ఎస్. వారు కర్ణాటకలో సృష్టించక పోవటంలో శ్రీ యాదవ్ తీసుకున్న చర్యనే తాను తీసుకోగలనని శ్రీ అరసు పత్రికల వారితో అన్నారు. ఆర్. ఎస్. ఎస్.కు ఉత్తర ప్రదేశ్‌లో మాత్రమే బలం వుందని ఆయన అన్నారు.

ఉభయ కాంగ్రెసులు సమైక్యతా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, సమైక్యత మాత్రమను రూపొందించే విషయంలో కొన్ని అభ్యంతరాలు ఎదురైనవి మాట నిజమే నని ఆయన అన్నారు. సమైక్యత వలన ప్రధానమైన విషయానికి ఒక గడువు నిర్ణయించటం సాధ్యం కాలేదన్నారు.

కాంగ్రెస్‌లో శ్రీమతి ఇందిరా అత్యంత ప్రభావశీలమైన శక్తి అనీ, ఆమె లేని కాంగ్రెస్ అత్మలేని శరీరం అవుతుందనీ ఆయన అన్నారు సమైక్యత వున్నా, లేకపోయినా శ్రీమతి గాంధీ ఒక పెద్ద రాజకీయ శక్తి అనీ, ఇప్పుడు కూడ పరిశీలనూ, దేశంలోనూ అత్యధిక సంఖ్యాకులు ఆమె నాయకత్వంలోనే వున్నారనీ ఆయన అన్నారు.

పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టటం అన్నది సాధ్యం కాదనీ, ప్రపంచంలోని ఏ దేశంలోనూ అలాంటిది జరుగలేదని ఆయన అన్నారు. ఇది ఆదాయానికీ, ఆర్థిక వివరాలకు సంబంధించిన వ్యవహారమనీ, మద్యనిషేధం వల్ల వచ్చే సమస్యన్నీ పూర్తిగా కేంద్రమే భరించినా పూర్తి మద్యనిషేధాన్ని అమలు జరుపటం తమ రాష్ట్రంలో గానీ, మరే రాష్ట్రంలో గానీ ఆచరణ సాధ్యం కాదనీ శ్రీ అరసు అన్నారు.


HAL

needs for its

AVIONICS DESIGN BUREAU (HYDERABAD)

మాస్టర్ టెక్నీషియన్ (రేడియో/రాడార్)

(రు. 525—21—630—22—960/స్కేలుపై కనీస రాబడులు రు.740)

షెడ్యూలు కులమువారికి రిజర్వు చేయబడింది.

అర్హతలు మరియు అనుభవం:

ఐ. టి. ఐ. తో ఆయిదు ఏండ్ల అనుభవము.

ఎస్. ఎ. సి. తో నాలుగు యేండ్ల అనుభవము.

ఉద్యోగమునకు కావలసినవి:

నవీన సాంకేతిక పద్ధతుల సమర్థవంతంగా సమన్వితమైన ఎలక్ట్రానిక్ పరికరములను కూర్చుట, పరీక్షించుట, మరియు ట్యూనింగ్ చేయుటయందు అనుభవము అవసరం. వివిధ రకములైన పారామీటర్లకు సంబంధించి లోపాలను తెలుపుట, ఎలక్ట్రికల్ కంపోనెంట్లను సరిమాచుట, ట్రబుల్ షూటింగ్, ఫైనల్ కాంట్రాక్ట్స్ వగైరాలు యానిట్ల లోపాలను సరిపెట్టగలిగి వుండాలి. ఎలక్ట్రానిక్ పరికరములు క్వాలిటీ పరీక్షా, ట్యూనింగ్ లయందు ఎక్కువ అనుభవము గలిగి వుండాలి. ఇంజినియర్ ఆపరేటర్లకు సాంకేతిక సహాయ సహకారాలు ఇవ్వగలిగే సామర్థ్యము వుండాలి.

వయస్సు :—35 ఏండ్లలోపు. ఎస్. సి./ఎస్. టి. వారికి, మాజీ సైనికోద్యోగులకు ఈ విషయంలో 5 యేండ్లవరకు సడలింపబడును.

గమనిక: 1. ఇంటర్వ్యూకు పిలువబడిన ఎస్.సి/ఎస్. టి. అభ్యర్థులకు అతి దగ్గరి రైల్వే మార్గమునుపై రెండవతరగతి తిరుగు ప్రయాణ భత్యములు యివ్వబడును.
2. ఎస్. సి / ఎస్. టి / అభ్యర్థులకు సంబంధించి అనుభవము 2 ఏండ్లవరకు సడలింపబడును.
3. అవసరమైన అనుభవం గల మాజీ సైనికోద్యోగులు కూడా దరఖాస్తు చేయవచ్చును.

ఇతర వివరాలకు, దరఖాస్తు ఫారమునకు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, అవియానిక్స్ డిజైన్ బ్యూరో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, హెచ్. ఎ. ఎల్. పోస్ట్ ఆఫీస్, హైదరాబాద్—500042. వారికి దరఖాస్తు చేయవలయును. ఇంటర్వ్యూకై హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వారిచేర్చు రు. 4—(ఎస్. సి. / ఎస్. టి. అభ్యర్థులకు రు.1 లు) విలువగల స్టాంపు చేసిన ఇండియన్ పోస్టులు అడ్డరును, స్వంత చిరునామా గల కవరునునకు, 28 సెం. మీ X12 సెం. మీ సాయిజు (50 పైసలు) అంటించి పై వారికి తేది 11—3—1979కి ముందుగా చేరునట్లు పంపవలెను. దర్శించేసిన దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది : 21—3—1979.

భారత పౌరులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

HINDUSTAN AERONAUTICS LTD.

advt No. AVDB-1/79 Dt. 15-2-79.


## భారతదేశపు గెజటీర్ ప్రచురణ సమాప్తం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 19 : వివిధ అంశాలతో కూడిన భారత జాతీయ జీవితాన్ని ప్రతిబింబింపజేసే భారతదేశపు గెజటీర్ల ప్రచురణ ఈ వారంతో పూర్తి అవుతుంది. భారతదేశంలోని పరిపాలన, ప్రజా సంక్షేమం, రాజ్యాంగం, వార్తా పత్రికలు, సర్వోదయ, భూదాన్, గ్రామదాన్, భారత సోషల్ సమాజ మొదలయిన ఉద్యమాలను చిత్రించేవిగా 4 సంపుటాలు ఈ నెల 22 న గురువారంనాడు కేంద్ర విద్యామంత్రి డాక్టరు సి. సి. చందర్ ఆవిష్కరిస్తారు.

1951 లో మొదలు పెట్టిన ఈ ప్రణాళిక 337 జిల్లా గెజెటీర్ల ప్రచురణతో 1981 కి పూర్తవుతుంది. ఈ సంపత్సరంలో ఇంపీరియల్ గెజెటీర్లు ప్రచురించి మూసివేస్తుంది. దాదాపు 300 జిల్లా గెజెటీర్ల పని పూర్తయింది. అందులో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి.

## అనంతపురంలో అఖిలపక్ష రైతు సదస్సు

అనంతపురం, ఫిబ్రవరి 19 : అనంతపురంలో తుమ్మల మాజీమంత్రి శ్రీ గుర్రం విశ్వ వెంకట్నగారి ఆధ్వర్యంలో అఖిల పక్ష రైతు జిల్లా సదస్సు జరిగినది. సదస్సుకు అధ్యక్షత శ్రీ వెదుళ్ల సదాశివన్ మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి పెనాలీ అను రద్దు చేస్తామని మంత్రిగారు వాగ్దానము చేసి కూడా యింత వరకూ ఈ రద్దు అమలులోనికి రాలేదని, జిల్లాలో వేలాది బావులలో నీరులేక పంటలు పండకున్నవనీ కిన్నులు, బకాయిలు వసూలును అధికార్లు నిర్బంధముగా ఇవ్వుట చేస్తున్నారని అన్ని పక్షాల రైతులు ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని చెప్పారు.

అనేక పార్టీ అభ్యర్థులు శ్రీ డి. నారాయణ స్వామి లాంటి జిల్లాలో రాబోయే 50 ఏండ్లలో యీ ప్రాంతము ఎడారి కాబోతున్నదనీ కరువు కాటకాలకు గురియగునని, భూసార శాస్త్రజ్ఞులు చెప్పినారని, రైతుల గోడు విన్నారే లేరని, కిన్నులను పెంచాలని ప్రభుత్వపు ఆలోచన సబబు కాదన్నారు.

శ్రీ జి. శివ శంకర రెడ్డి మాజీ శాసన సభ్యుడు మాట్లాడుతూ, ప్రక్కన కర్నూలు రాష్ట్రములో జిల్లా కొక భూగర్భ పరిశోధన కేంద్రమున్నదని, నీలను అవసర మొచ్చినపుడల్లా పరీక్షలు కావలసిన చోట్ల రిగ్గులు వేసి, నీరు లభించకపోతే ఖర్చులకు కర్ణాటక ప్రభుత్వము సబ్సిడీ రూపకముగా కొంత భరించుచున్నదని ఇలాంటి

(7 వ కాలం చూడుడు)

## జాతీయక్రీడోత్సవాలు

### వర్షంవల్ల క్రీడోత్సవాలకు అంతరాయం

హైదరాబాదు, ఫిబ్రవరి 19: రాజధానిలో ఇవాళ వర్షం పడటంతో ఇక్కడ జరుగుతున్న జాతీయ క్రీడోత్సవాలకు అంతరాయం ఏర్పడింది. లాల్ బహదూర్ స్టేడియంలో ఉదయం జరుగవలసిన వాలీబాల్, హాండ్‌బాల్, జ్యుడో, బాక్సింగ్, మల్లయుద్ధం పోటీలు కొనసాగలేదు. క్రికెట్ మైదానంతావర్షపునీరువల్ల తడిసిపోయింది. మధ్యాహ్నానికి వెరిసిఇస్తేకాని ఈ పోటీలు కొనసాగే వీలులేదు. ఆర్.ఆర్.సి. క్రీడామైదానంలో కూడా నీరు నిలిచింది. అందువల్ల అక్కడ జరుగవలసిన అథ్లెటిక్ పోటీలు నిర్వహించబడలేదు.

అయితే ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడుతున్న వ్యాయామ క్రీడలు, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మాత్రమే జరుగుతున్నాయి.

### అథ్లెటిక్ పోటీల ఫలితాలు

హైదరాబాదు ఫిబ్రవరి 19: ఇక్కడ జరుగుతున్న జాతీయ క్రీడోత్సవాలలో ఆదివారం జరిగిన అథ్లెటిక్ పోటీలలో మహిళల డిస్కస్ త్రోలో భక్తవార్ ఖంభాట (మహారాష్ట్ర) స్వర్ణపతకం గెలుచుకొంది. తమ బర్నిషా (అస్సాం) ఎస్. మాత్యూస్ (తమిళనాడు) 'ద్వితీయ' తృతీయ స్థానాలు పొందారు.

పురుషుల హామర్ త్రోలో పంజాబ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ విజయం సాధించారు. ఆయన హామర్‌ను 47.44 మీటర్ల దూరం విసిరారు. నరేంద్రకుమార్ (హర్యానా) సెహర్‌సింగ్ (పంజాబ్) ద్వితీయ తృతీయ స్థానములు పొందారు.

10 వేల మీటర్ల పరుగులో చిన్నస్వామి (కర్ణాటక) స్వర్ణపతకం పొందాడు. టి. జి. జాన్ వి. ఎస్. థామస్ (కేరళ) ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు.

షాట్‌పుట్‌లో అంతర్జాతీయ ఆటగాడు జగరాజసింగ్ షాట్‌పుట్‌ను 16.41 మీటర్ల దూరం విసిరాడు. గుర్మీత్‌సింగ్ (ఢిల్లీ), వోంపాల్‌సింగ్ (హర్యానా) రెండవ, మూడవ స్థానాలు పొందారు. ట్రిపుల్ జంప్‌లో ఎం. రవికుమార్ గెలుపొందాడు.

బాలికల బ్రాడ్ జంప్‌లో అనిత (కర్ణాటక) బంగారు పతకం గెలుచుకొంది. హైజంప్‌లో త్రిపురకు చెందిన రత్న సాహా గెలుపొందింది.

ఆమె 1.42 మీటర్ల దూరం దూకి స్వర్ణపతకం గెలుచుకొంది. సాండ్రిన్ థామస్ (తమిళ), గీతాదేవి కేరళ ద్వితీయ, తృతీయ స్థానములు పొందారు.

17 ఏండ్ల వయస్సు గల జూనియర్ బాలుర షోట్‌పుట్ లో మందర్‌సింగ్ 3.50 మీటర్ల ఎత్తు ఎగిరి స్వర్ణపతకం గెలుచుకొన్నాడు. గుషార్‌సింగ్ (ఉత్తర ప్ర) మహ్మద్ హనీఫ్‌లలీ (ఉత్తర ప్ర) ద్వితీయ, తతీయ స్థానములు కైవశం చేసుకున్నారు.

## ఆంధ్రకు మరో విజయం

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, ఫిబ్రవరి 19 : స్థానిక లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ క్రీడోత్సవాలలో ఆదివారము సాయంత్రము జరిగిన హాండ్ బాల్‌లో బలీయమైన ఆంధ్రప్రదేశ్ జట్టు, తమిళనాడుపై 20—6 స్కోరుతో గెలుపొందింది. ఆంధ్ర ఆటగాళ్ళు ఆట ప్రారంభమైనప్పటి నుండి దూకుడుగా ఆడారు. ప్రీతమ్ సింగ్, చెన్నారెడ్డి, సురేశ్ తలా 4 గోలులు చేశారు. గోపాల్ 3 గోలులు సాధించారు. విద్యాసాగర్ సరసింహా చెరి 2 గోలులు చేశారు.

మరో పోటీలో బీహార్, మణిపూర్‌పై 24—4 స్కోరుతో గెలుపొందింది. ఈ పోటీలో మూడుహ్యాట్రిక్ చేయడమే విశేషం. హర్‌భజన్ సింగ్ రెండు హ్యాట్రిక్ గోలులు చేశాడు. పవికి అవ్వార్ కూడా ఒక హ్యాట్రిక్‌తో సహా 8 గోలులు చేశాడు. ఉత్తర ప్రదేశ్, గుజరాత్‌పై 19—4 స్కోరుతోను, గత విజేత ఎయిర్ పోర్ట్స్, విదర్భపై 14—7 స్కోరుతోను, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌పై 16—2 స్కోరుతోను వోడించాయి.

మహిళల విభాగంలో ఉత్తర ప్రదేశ్ తమిళనాడుపై 13—3 స్కోరుతో గెలుపొందింది. సరితాదేవి హ్యాట్రిక్ సాధించింది. ఆమె ఈ పోటీలో 8 గోలులు సాధించింది.

## 'వెంకట్ అవార్డుల' బహూకరణ

హైదరాబాదు ఫిబ్రవరి 19 సాధన సమితి, (శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయముల సంయుక్తాధ్వర్యంలో భాషా నిలయంలో జరిగిన 'వెంకట్ అవార్డు'ల బహూకరణ సభలో వార్షిక ప్రసంగం చేస్తూ, శ్రీ రాంభట్ల తెలుగులో కారూనుల రచనలు కీ. శే. శ్రీ తలిసెటి రామారావు శ్రీకారం చుట్టినారనీ, కారూనులకు రాజకీయోద్యమాలు ప్రాముఖ్యాన్ని తెచ్చినవనీ, ఇప్పుడు కారూనులకు అన్ని పత్రికలలోనూ ప్రాముఖ్యం ఇస్తున్నారనీ వివరించారు.

యువ కారూనిసు కీ. శే. "వెంకట్ సంస్మరణార్థం "వెంకట్ అవార్డు'ల బహూకరణకై సాధన సమితి ఇటీవల నిర్వహించిన ప్రథమ వార్షిక కారూన్ల పోటీలో అవార్డులు, ప్రశంసాపత్రాలు పొందిన కారూనిసులకు వాటిని సభకు అధ్యక్షత వహించినసంచాయితీ రాజ శాఖ కార్యదర్శి శ్రీ వి. నారాయణరావు, ఐ. ఎ. ఎస్. అందజేశారు. శ్రీ "హాబూరి" (మూతక్కి)కి అత్యుత్తమ అవార్డు (రు. 200) శ్రీయుతులు "నిరంతో" (హైదరాబాదు), "ఆమ్రంగి"(ఒరిస్సా) లకు ఉత్తమ అవార్డులు (రు. 100) మరికొందరు కారూనిసులకు ప్రత్యేక అవార్డులు (ప్రశంసా పత్రాలు) ప్రకటించబడినవి.

ఈ సందర్భంగా నెలువరించిన "హాస్యప్రభ" ప్రత్యేక సంచికను భాషా నిలయం అధ్యక్షులు శ్రీ అప్పా సత్యనారాయణరావు సమర్పించారు. నిన్నటి చేసిన పోటీ కారూన్ల ప్రదర్శనను "ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక" అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ సి. కనకాంబరరాజు ప్రారంభించారు.

కారూనులు రచనలో మంచి ప్రమాణాలు సాధించడం ద్వారా వ్యంగ్య చిత్రకళకు సముచిత గౌరవాదరాలు లభించే యత్నదారిని కృషి చేయాలని ప్రముఖ కారూనిసులు, చిత్రకారులు శ్రీయుతులు సత్యమూర్తి "బాబు" "శంకు" ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

లోబుత భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. నరసింహారావు స్వాగతం చెప్పారు సాధన సమితి కోశాధికారి శ్రీ నెల్లూరి కేశవస్వామి నివేదిక సమర్పిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర నుండి 110 మంది కారూనిసులు 516 పైచిలుకు కారూన్లనును పోటీకి పంపినట్లు తెలిపారు.

వ్యవసాయమంత్రి శ్రీ వై. వెంకటరావు రాష్ట్ర అధిక దిగుబడి అవార్డును కర్నూలు జిల్లా సత్యారుగ్రామ రైతు శ్రీ టి. జి. శివరాజుకు అందజేస్తున్న దృశ్యం. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ రఘోత్తమ రెడ్డి చిత్రంలో ఉన్నారు.

## ఓడిపోయిన ఇం.కాం. అభ్యర్థుల సమావేశం

హైదరాబాదు ఫిబ్రవరి 19: గత సార్వత్రిక ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు తరపున రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాలకు పోటీ చేసి వోటమి పొందిన సర్కారు రాయలసీమ తెలంగాణ జిల్లాలకు చెందిన 51 మంది ప్రతినిధులు సమావేశమయారు. ఈ సందర్భంగా వీరు క్రింద పేర్కొన్న బదిన వారిలో తాత్కాలిక కార్యవర్గం సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

కన్వీనర్లు —శ్రీయుతులు శ్రీ పి. నర్సింగ్ రావు ఎస్. నాగేశ్వరరావు సభ్యులు—శ్రీయుతులు మొదలి సత్యం కె. వాణీంద్రుడు మందలి సుబ్రహ్మణ్యం ఎం. హరనాథ్‌రెడ్డి బి. పి. నాగిరెడ్డి కె. అవంతరావు వి. జగన్నాథరావు కె. లక్ష్మణరాజా వై. నర్సింహారెడ్డి కె. వి. రమణయ్య సి. హెచ్. విద్యాస్వామి ఎ. వదాయిండ్ ఎస్. వి. సుబ్రహ్మణ్యం.

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. అజీజ సమక్షాన భవిష్యత్ కార్యక్రమం నిర్వయించటానికి త్వరలో మరొక సమావేశం నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ (ఐ) పార్టీని పటిష్ఠం చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా [illegible] తీర్మానించారు.

## చేనేత సంఘాల రిబేట్ క్లెయిమ్‌లు త్వరలో చెల్లింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19:— ప్రాథమిక నేత పనివారి సహకార సంఘాలకు తిరిగి ఇవ్వవలసి ఉన్న రిబేట్ క్లెయిమ్‌లను ప్రభుత్వం కొద్దికాలంలోనే చెల్లించగలదని రాష్ట్ర జవుళి పరిశ్రమ శాఖామంత్రి శ్రీ పి. వి. చౌదరి నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ ఎం. జి. మాణిక్యరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ప్రాథమిక నేత పనివారి సహకార సంఘాలకు 3 లక్షల 56 వేల రూపాయలు ఇవ్వవలసి ఉన్నదనీ, దీనిని కొద్దికాలంలో చెల్లించేందుకు ప్రభుత్వానికి ఏమాత్రం అభ్యంతరం లేదని అన్నారు.

బడ్జెట్ శీర్షికలు చాలినంతగా లేక సంఘాలకు రిబేటు క్లెయిమ్‌లను తిరిగి చెల్లించ లేదనీ, ఆ సంఘాలకు ఇంకా రు. 14,507 లక్షల రిబేటు క్లెయిమ్‌లు తిరిగి చెల్లించవలసి ఉన్నదని అంతకుముందు ప్రదాన ప్రశ్నకు మంత్రి జవాబుగా చెప్పారు.

రిబేటు క్లెయిమ్‌లు తిరిగి చెల్లించేందుకు పంపిన దరఖాస్తులను పునఃపరిశీలన చేయవలసిన అవసరం వచ్చిందనీ, అది కూడా త్వరలోనే కారణమని మరో అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

మిగిలిన టెక్స్ టైల్ రెండు [illegible] మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థలకు రిబేటు క్లెయిమ్‌లు చెల్లించడానికి కొంత వ్యవధి పడుతుందనీ, అయితే చెల్లించే తేదీ అప్పటంగా చెప్పలేమని శ్రీ వి. రామారావు ప్రశ్నకు మంత్రి సమాధానంగా అన్నారు.

(6 వ కాలం తరువాయి)

## సేడియంలో రెండవరోజుకూడా గందరగోళం

హైదరాబాదు ఫిబ్రవరి 19: ఇంటనగరాలలో జరుగుతున్న 25వ జాతీయ క్రీడోత్సవాలలో నిన్న రెండవ రోజు కూడా గందరగోళం జరిగింది.

క్రీడాభిమానులకు వారు కూర్చునే స్థానాలలో ఉంచటంలో క్రీడా నిర్వాహణ సంఘం విఫలమైంది.

క్రీడాకారులకు అధికారులకు వార్తా పత్రికల వారికి పరస్పర సహకార్యాలు కల్పించలేదు.

బాక్సింగ్ పోటీలకు ఏర్పాటు చేసిన న్యాయ నిర్ణేతలకు కూర్చోటానికి కుర్చీలు లేకపోయినాయి. సికింద్రాబాదులో పోటీలు నిర్వహిస్తున్న ప్రదేశంలోకూడా ఇదే విధమైన పరిస్థితులు ఎదురయాయి. కొద్దిగా ఆలస్యమైనప్పటికీ నేడు జరుగవలసిన పోటీ అన్నీ కూడా జరిగాయి.

## వాలీబాల్ ఆంధ్రప్రదేశ్ గెలుపు

ఆదివారం సాయంత్రం జరిగిన పురుషుల వాలీబాల్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు హర్యానాపై 16—14, 15—10, 15—13 స్కోరుతో విజయం సాధించింది. ఆంధ్ర జట్టు కాప్టెన్ వాల్స్ బెంజిమాన్, రామమోహన్, నయుముద్దీన్, పున్నప్ప, కడుసేర్చుగా ఆడి జట్టు విజయానికి సారథ్యం వహించారు. గుజరాత్, మధ్య ప్రదేశ్‌పై 15—8, 15—5, 15—4, స్కోరులోను పంజాబ్, బెంగాల్‌పై 15—6, 15—9, 15—10 స్కోరులోను, రైల్వే జట్టు జమ్మూ, కాశ్మీరు జట్టుపై 15—5, 15—10, 15—7, స్కోరులోను, తమిళనాడు అస్సాంపై 15—2, 15—4, 15 5 స్కోరులోను విజయాలు సాధించాయి. కేరళ, హిమాచల్ ప్రదేశ్‌ను 15—4, 15—3, 15—7 స్కోరులోను, మహారాష్ట్ర బెంగాల్‌ను 15—16, 15—8, 15—6, 15—4 స్కోరులోను వోడించాయి. రాజస్థాన్ ఒరిస్సాపై 15—4, 15—2, 15—4 స్కోరులోను, ఉత్తర ప్రదేశ్ బీహార్‌ను 15—10, 15—10, 15—1 స్కోరులోను అవలీలగా వోడించాయి.

మహిళల విభాగంలో ఢిల్లీ, మధ్యప్రదేశ్‌పై 15—4, 15—12, 15—7 స్కోరులోను తంతి, తపాలా జట్టు, రాజస్థాన్‌పై 15—9, 12—15, 15—7, 15—2 స్కోరులోను పంజాబ్, గోవాపై 5—15, 15—16 15—7, 15—13 స్కోరులోను గెలుపొందాయి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింది పనులు చేయుటకు అర్హులగు వారినుండి ఎదురుగా మూసబడిన తేదీలయందు మధ్యాహ్నము 3.00 గంటలవరకు సీలుచేసిన టెండర్లు అర్హులైన రిజిస్టర్డు—కంట్రాక్టర్లనుండి, మరియు పేరుగల సంస్థలనుండి మూసారం టెండరింగ్ ఇంజినీరు, ఆర్ అండ్ బి, రూరల్ సర్కిల్, హైదరాబాదు వారిచే కోరబడుచున్నవి. టెండర్లు అందుకొనబడిన లోపునే సాయంత్రము 3—30 గంటలకు తెరువ బడును. టెండరు దారులు లేదా వారి అధికారము పొందిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

ధరావత్తు సొమ్ము.

| వరుస నెంబరు. | పని పేరు. | కాంట్రాక్టు స్వభావము. | ధరావత్తు, లేదా డ్రాయుచేసిగ డి.డి. ద్వారా కాంట్రాక్టు అంచనా విలువలో 1½% టెండరులో చెల్లించవలసినది. | కాంట్రాక్టు యొక్క సెక్యూరిటీ విలువలో 1½% సమానంగా అగ్రిమెంటు సమయంలో బ్యాంకు గ్యారంటీద్వారా చెల్లించ వలసినది. | అదనపు సెక్యూరిటీ మరియు సరిపడిన సెక్యూరిటీ మొత్తము. | టెండర్ల కొరకు గడువు పొడిగింపు. | టెండరు దారులు అందుకొనుట కు ఆఖరు తేది. | టెండర్లు అందుకొను బడు ఆఖరైన తేది. | టెండర్లు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్లు తరగతి. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. | 8. | 9. | 10. | 11. | 12. |
| 1. | నువాబాద్‌నగర్ జిల్లా, గద్వేలనందు సబ్‌కలెక్టర్‌వారి కార్యాలయం కొరకై భవనము నిర్మాణము. | ఎస్. ఎస్. | రూ. 3525 | రూ. 2350 | రూ. ఎస్.డి.ఎస్. ఎ. ఎస్. డి. క్రిందబిల్లుల నుండి 7శాతం రాబట్టు కొనబడును. | 12 నెలలు. | రూ. 52—50. | 24.2.79. | 27.2.79 మరియు 28.2.79 | 5.3.79. | IV వ తరగతి |

గమనిక :—1. పైన పనికి టెండరు పెట్టుటకు అర్హతయొక్క వివరములను టెండరు షెడ్యూళ్లకై పంపు దరఖాస్తుతో పాటుగా పంపవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు బదిలీగను పేర్కొన్న ప్రదేశపు జిల్లాయందు గాని, లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు దాని బ్రాంచీలయందుగాని లేదా క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్లకు చలాన్ కట్టి సదరు చలానాను టెండరు షెడ్యూళ్లకై పంపు దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలెను. టెండరు డాక్యుమెంట్లు, బదిలీ ఎట్టి పరిస్థితులయందును తిరిగి యివ్వబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్ :— "882 Cash remittances and adjustments between officers rendering accounts the same A.G., P.W. Remittances—III other remittances (b) item adjustable by P. W. amount towards cost of tender document in favour of the Executive Engineer R & B Wanparthy.

3. పైన తెలిపిన విధంగా స్థానులు, స్పెసిఫికేషన్లతోపాటు టెండరు డాక్యుమెంట్లు లేదా క్రింది సంతకము దారుని కార్యాలయపరమైన నుండి ఏవనిదినమునైనా పొందవచ

# కాంగ్రెస్ (ఐ)తో విలీనం చర్చల కొనసాగింపుకు సి.పి.ఐ. వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: కాంగ్రెసు (ఐ)తో విలీనం సంప్రదింపులు కొనసాగించడాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ (సిపిఐ) కార్యవర్గం నేడు గట్టిగా వ్యతిరేకించింది.

నేటి ఉదయము జరిగిన సి. పి. ఐ. కార్యవర్గ సమావేశంలో ప్రసంగించిన ఐదుగురు సభ్యులూ పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈ అభిప్రాయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ స్వరణ్ సింగ్‌కు తెలియ జేస్తున్నామని, సి. పి. ఐ. నాయకుడు శ్రీ జె. బి. చవాను చెప్పారు. ఆయన ఏ లాంటి అభిప్రాయమునూ వెల్లడించ లేదు.

కాంగ్రెసు కార్యవర్గము వీర్మానానికి అనుగుణంగా లేని దేనినీ తాము చెప్పదలచ లేదని శ్రీ చవాన్ అన్నారు.

కాంగ్రెసు ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే అన్నట్లు బడ్జెట్ సమావేశంలో సమిషి చర్యకు ఉభయ కాంగ్రెసుల పార్లమెంటరీ పార్టీ మధ్య అవగాహనకు దారిందనే విషయాన్ని సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ కె. గోపాల్ ఖండించారు. అలాంటి అవగాహన ఏదీ కుదుర లేదని ఆయన అన్నారు.

కాంగ్రెసు ఐ వారు మమ్మల్ని ఏలాంటి సహకారమూ కోరలేదు. మాకు సంబంధించి ఎంత వరకు ఆప్రశ్నే పుట్టన్నదనుకాదు అని శ్రీ గోపాల్ అన్నారు.

కాంగ్రెసు ఐ ఎం. పి. లు నేటి ఉదయం పార్లమెంటు సమిషి సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించినప్పుడు కాంగ్రెసు ఎం. పి. లు వారితో చేరలేదు. చైనా రాయబారి కార్యాలయం వద్దకు కాంగ్రెస్ ఐ సభ్యులు జరిపిన నిరసన పురోగింపులో కూడా కాంగ్రెసు ఎం. పి. లు చేరలేదు.

వియత్నాంపై చైనా జరిపిన దాడిని సి. పి. ఐ. కార్యవర్గము తీవ్రంగా తప్పు కోరింది.

చైనా — వియత్నాం పరిణామాన్ని శాంతి పునరుద్ధరణకు కృషిచేయడానికి గాను, తద్వారా వియత్నాం ప్రాదేశిక సమగ్రతకు గ్యారంటీ పుండేట్టు చూడవలసింది గాను సి. పి. ఐ. కార్యవర్గము ఐక్యరాజ సమితిని కోరింది. సమితిలో చైనా సభ్యత్వంగల దేశమైనప్పటికీ యితర దేశాలతో తగాదాను పరిష్కరించుకోవడంలో ఆయుధ ప్రయోగాన్ని విడనాడాలన్న సమితి మూలాన్ని అది ఉల్లంఘించడం విధాకరమని పేర్కొన్నారు.

జమ్మూ—కాశ్మీర్ విభజనకు తన వ్యతిరేకతను సి. పి. ఐ. కార్యవర్గము పునరుద్ఘాటించింది. ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ అసమానతలను సరిచేయాలని కోరింది. గిరిజన వరమైన రక్షణలకు డా. కరన్ సింగ్ జమ్మూ ఉద్యమాన్ని వదనదాన్ని కార్యవర్గం సమర్థించింది. వ్యక్తిగత ఆకాంక్షలతో ఆయన ఆ ఉద్యమాన్ని నడిపించారని చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి అని పేర్కొన్నది.

రాష్ట్ర విభజనకై పనిచేస్తున్నట్లు తమపై వచ్చిన ఆరోపణను కార్యవర్గ సమావేశంలో డా: కరన్ సింగ్ ఖండించారు.

కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. శ్రీ భీమ్ సింగ్‌ను, యితర అవాయకులను నిర్బంధం నుండి విడుదల చేయాలని కార్యవర్గం కోరింది.

శ్రీ కాంతి దేశాయ్‌పై వచ్చిన ఆరోపణలను భారత ప్రధాన న్యాయమూర్తికి పంపి, రాజ్యసభలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించ వలసిందిగా కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రధాన న్యాయమూర్తి ఈ విషయములో తేలే ఫలితాలను రాజ్య సభకు తెలియ జేయాలని కూడా కోరడం జరిగింది.

## టీ చర్లకు నేరుగా జీతాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 19: సహాయ విద్యానంస్థలలో పని చేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం సరాసరి జీతాలు అందచేసే విషయము, ఇతర వ్యవహారాలు గూర్చి ఈనెల 22న తాము ఒక ప్రకటన చెయ్యగలమని విద్యామంత్రి శ్రీ బి. వెంకట్రామారెడ్డి శాసనమండలిలో సోమవారం చెప్పారు. శ్రీ ఎం. జె. మాణిక్యరావు, శ్రీ పి. కోటీశ్వరరావు ప్రయివేటు సంస్థలలోని ఉపాధ్యాయులకు ప్రభుత్వం సరాసరి జీతాలిచ్చే విషయమై తెచ్చిన సావధాన తీర్మానంపై పై విధంగా చెప్పారు. రెవెన్యూ మంత్రి అందుకు అడ్డుపడుతున్నారనీ శ్రీ మాణిక్యరావు ఆరోపణలను ఖండించారు.

జిమ్మిగుంట కళాశాలను తీసుకుంటామని పూర్వప్రభుత్వం తీర్మానించిన మాట నిజమేనని, పూర్వపు బాధ్యతలను తీసుకోమని గూడా అన్నారని, ఈ విషయాలన్నీ ఇద్దరు అధికారులు పరిశీలిస్తున్నారనీ ప్రభుత్వం ఈ విషయాలలో తగు చర్య తీసుకోగలదని అన్నారు. ముఖ్యమంత్రి 20—21 తేదీలలో విద్యా సమస్యల గూర్చి జరుపనున్న చర్చల దృష్ట్యా 22న ప్రకటన చెయ్యగలమని మంత్రి హామీ ఇచ్చారు.

'లాల్' విదేశాంగమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి 'పెకింగ్‌లోని ఫర్‌బిడన్ నగరం' సందర్శించినప్పుడు 15 వ శతాబ్దంలో మింగ్ పాలకులు కట్టించిన కట్టడానికి ముందున్న స్వర్ణసింహాన్ని చూస్తున్నప్పటి దృశ్యం.

# వెంకటగిరి సమితి సర్పంచ్‌ల మీటింగ్‌పై అసెంబ్లీలో రభస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: ఫిబ్రవరి 7 వ తేదీన జరిగిన వెంకటగిరి పంచాయతీసమితి సర్పంచుల సమావేశంపై శాసనసభలో దాదాపు 45 నిముషాలసేపు పెద్ద రభస జరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసినవెంటనే 329వ నిబంధనక్రింద కాంగ్రస్ (ఐ) సభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు.

స్థానిక శాసన సభ్యులమైన తాము ఆ సమావేశానికి అధ్యక్షత వహించవలసివుండగా రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి నిరంకుశంగా కలెక్టర్‌పై వత్తిడితెచ్చి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని, ఇదేనిబంధనకోట సమితి సర్పంచుల సమావేశం కూడా జరిగిందని ఆరోపించారు.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు ప్రకారం స్థానిక శాసన సభ్యుని సంప్రదించవలసివున్నదని, మంత్రి ఈ నిబంధనలను ఉల్లంఘించి రాసున్న పంచాయతీ ఎన్నికలలో 'రాజ్య విస్తరణ' సాగించే ఉద్దేశ్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

శాసన సభ్యులు కప్పదాటి ప్రజలకు భూములు సంపాదిస్తే ఆ పట్టాలను మంత్రి అనధికారులచేత సంపికి చేయిస్తున్నారని, ఇది 'సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు వున్నదని చెప్పారు.

వెంకటగిరి సమితి సర్పంచుల సమావేశానికి ఐదుగురు మాత్రమే హాజరైనారని, ఆ తరువాత రోజూ కోట సమితి సర్పంచుల సమావేశానికి స్థానిక శాసన సభ్యుడు అధ్యక్షత వహించకపోతే దానిని నిరోధిస్తామని చెప్పినప్పటికి కాతరు చేయనందున నిరోధించడం జరిగిందని, మంత్రి సగలో వెళ్లిపోవలసి వచ్చిందని శ్రీ శ్రీనివాసులురెడ్డి చెప్పారు.

మంత్రి చర్యవల్ల తమ హక్కు లకు భంగం వాటిల్లినదని, అయితే ఆయనంతట ఆయన తెలుసుకుంటారనే ఉద్దేశ్యంతో హక్కు ల తీర్మానం తీసుకురావడంలేదని ఆయన చెప్పారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి తాము లేఖ వ్రాశామని అయినప్పటికీ ప్రయోజనం కల్పించనందున సభాపతి దృష్టికి దీనిని తీసుకు వస్తున్నామని చెప్పారు. మంత్రికి ఢిల్లీలో పలుకుబడి వున్నదనే భయం చాలా మందిలో వున్నదని ఆయన ఆరోపించారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తున్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు అనేకసార్లు బల్లలు చరిచి హర్షధ్వనాలు చేశారు.

పంచాయతీరాజ్య శాఖామంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి సమాధానమిస్తూ, అది సమితి సమావేశంకాదని పనితీరు పరిశీలన పథకం గురించి చర్చించడానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సమావేశమని, కలెక్టర్ ఆదేశంపై దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశానికి మినిట్స్ రాయలేదని, టి.ఏ., డి. ఏ. లు కూడ తీసుకోలేదని ఆయన చెప్పారు.

ఆ తరువాత పలువురు ప్రతిపక్షసభ్యులు ఈ చర్చలో ప్రవేశించారు.

శాసన సభ్యుని సంప్రదించకుండా ఈ సమావేశం ఏర్పాటు చేసినందువల్ల జిల్లా కలెక్టర్ సభా హక్కులకు భంగం కలిగించారని, ఈ విషయాన్ని హక్కుల సంఘానికి పంపించాలని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సి.పి.ఐ.) కోరగా ఈ విషయాన్ని తాము పరిశీలించగలమని సభాపతి శ్రీ దివి కొండయ్యచౌదరి హామీ ఇచ్చారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య (సి.పి.ఎం.) రెవెన్యూమంత్రిమీద శాసన సభ్యుడు ఈ విధంగా ఆరోపణ చేసినప్పుడు ఆయనను సభలోవుండి సమాధానం చెప్పమని ఎందుకు అడేశించలేదని ప్రశ్నించారు.

రెవెన్యూమంత్రి శాసన మండలిలో వున్నారని, అయితే ఇటువంటి సమస్య వచ్చినప్పుడు అది ఏ శాఖకు సంబంధించినదో ఆ శాఖ వారికి పంపేందుకు తమకు అధికారం వున్నదేతప్ప ఎవరిపై ఆక్షేపణ చేయబడిందో వారిని సంజాయిషీ ఇవ్వకోవలసిందిగా ఆదేశించే అధికారంలేదని సభాపతి చెప్పారు. సమాధానం చెప్పడం అవేది ఆయన బాధ్యత అని అన్నారు.

మంత్రి సభలో లేనందువల్ల బాధ్యతారహితంగా వ్యవహరించారని అనుకోవచ్చా అని శ్రీ సుందరయ్య ప్రశ్నించారు.

అయితే ఆ తరువాత కాసేపటికి శ్రీ జనార్దనరెడ్డి సభకు వచ్చారు. గానీ శ్రీనివాసులు రెడ్డి ఆరోపణలకు సమాధానం ఇవ్వలేదు.

ఒకదశలో శ్రీ సి. వి. శేషారెడ్డి (ఇం.కాం.) ఈ సమావేశం గురించి శ్రీ శ్రీనివాసులు రెడ్డికి తెలియబరచడం జరిగిందని ఆయన చేసినప్పుడు అభూతకల్పనలేనని అప్పటికీ శ్రీ శ్రీనివాసులురెడ్డి శ్రీ శేషారెడ్డి ఆగ్రహంతో ఒకరిపై ఒకరు పెద్దగా కేకలు వేసుకున్నారు. ఎవరు ఏమన్నదీ వినిపించలేదు.

మంత్రిపై చేయబడిన ఆరోపణలకు శ్రీ శేషారెడ్డి సమాధానం ఇవ్వడంలోని అపుచిత్యాన్ని పలువురు ప్రతిపక్ష సభ్యులు కూడా ప్రశ్నించారు. సభలో ఒక ఆరోపణ చేయబడినప్పుడు అధికారిని రుంజవయ్యేవరకూదానిని నిజంగానే పరిగణించవలసివున్నదని, అందువల్ల సభ్యుని మాటలను సభ రికార్డులనుంచి తొలగించాలని శ్రీ వెంకయ్యనాయుడు (జ)సూచించగా ఆ విషయాన్ని పరిశీలించి రూలింగ్ ఇస్తగలమని సభాపతి హామీ ఇచ్చారు.

ఇటువంటి సమావేశం స్థానిక సభ్యుని పిలవనిదే సక్రమం కాజాలదని శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు.

# విద్యుత్ సిబ్బంది పనివేళలు పొడిగించే ఆలోచన లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: విద్యుచ్ఛక్తి మండలిలో పనిచేసే గుమాస్తాలు మొదలైన ఉద్యోగులు పనిచేసే సమయాన్ని పెంచే ఉద్దేశ్యం మండలికి లేదని ఆర్థిక విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జి. రాజారాం శ్రీ సి. హెచ్. ఎర్రయ్య ప్రశ్నకు సమాధానంగా శాసనసభలో చెప్పారు.

డా. వి. శివరామ కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ, నేషనల్ డిస్‌కనెక్షన్డే విషయంలో పెనాల్టీ వసూలు చేయవద్దని ఆదేశాలు జారీ చేయబడినట్లు మంత్రి చెప్పారు.

కాగితం మీద కనెక్షన్ తొలగింపునకు ఉత్తరువు అయినప్పుడు తరువాత వినియోగదారులకు బిల్లులు పంపబడిన సందర్భాలన్నీ టెనీ నేషనల్ డిస్‌కనెక్షన్‌గా భావించమని ఉత్తరువు చేసినట్లు చెప్పారు.

కనెక్షన్ తొలగింపబడ లేదు అని రుజువు చేసిన ప్రతి సందర్భంలోనూ పెనాల్టీ రద్దు చేసినట్లు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా మంత్రి తెలిపారు.

ప్రధాన ప్రశ్నకు సమాధానమిస్తూ, మీటర్ల విషయంలో రైతులకు కొన్ని ప్రత్యేక రాయితీలు ఇచ్చినట్లు మంత్రి తెలియజేశారు. మీటరు మొట మొదటి సారి పాడయినపుడు దానికి రైతుదే బాధ్యత అయినప్పటికీ విద్యుచ్ఛక్తి మండలే ఖర్చు సగం భరిస్తోందని, 2 వ సారి జరిగినప్పుడు మాత్రమే బాధ్యత ఎవరిది అని పరిశీలించడం జరుగుతోందని శ్రీ రాజారాం చెప్పారు.

ప్రస్తుతం సర్వీసు చార్జీ తప్ప మీటరు అద్దె పేరుతో ఏమీ వసూలు చేయడం లేదని ఆయన చెప్పారు.

## కళాశాల ఉపాధ్యాయుల నిరాహారదీక్ష విరమణ

హైదరాబాదు, ఫిబ్రవరి 19

కళాశాల ఉపాధ్యాయులందరికీ నేరుగా జీతాలు చెల్లించాలని, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న జూనియర్ లెక్చరర్లకు 1072 ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలని, కుంటుపడిన కళాశాలలను స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వ కళాశాలఉపాధ్యాయుల సేవలను క్రమబద్ధం చేయాలని కోరుతూ వారం రోజులపాటు నిరాహారదీక్ష జరిపిన కళాశాల ఉపాధ్యాయుల సంఘం అడ్‌హాక్ కమిటీ నిరాహారదీక్షను విరమించటానికి నిశ్చయించింది.

ఈ నెల 20 వ తేదీన ముఖ్యమంత్రితో చర్చలు జరుపబోతున్న దృష్ట్యా అడ్‌హాక్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. నిరాహారదీక్షలో 400 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిమ్మికుంటలోని ఆదర్శ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోగలదని విద్యాశాఖమంత్రి హామీ ఇచ్చిన దృష్ట్యా శాసన సభ సభ్యులు క్రియాశీలులు ఎం. జె. మాణిక్యరావు, డి. శివరామరాజు సమక్షంలో నిరవధిక నిరాహారదీక్షను ఆదర్శ కళాశాలకు చెందిన లెక్చరర్ శ్రీ ఒ. నరసింహారెడ్డి విరమించారు. ఉపాధ్యాయుల కోర్కెలకు సానుభూతి ఇచ్చిన లెజిస్లేచర్లకు అడ్‌హాక్ కమిటీ కృతజ్ఞత తెలిపింది.

## ఈటీపుకు అమెరికా యుద్ధ విమానాలు

కెయిరో, ఫిబ్రవరి 19: అమెరికాకు చెందిన 50 యుద్ధ విమానాలను శాంతిపు కొనుగోలు చేసుకునేందుకు గాను సౌదీ అరేబియా రు. 52.5 కోట్ల డాలర్లను చెల్లించటానికి అంగీకరించింది. అసలు ఈ మొత్తం చెల్లించటానికి గత లక్ష్య జరుగుతోంది అని అమెరికా అధికారులు ప్రకటించారు.

## కాంతిపై ఆరోపణలు: ప్రధాన న్యాయమూర్తికి పంపాలని కమిటీ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

ప్రధాని కుమారుడు శ్రీ కాంతిదేశాయ్‌పై వివరణ జరుపవలసి వచ్చినట్లు ఆయనపై ఆరోపణలు జరుపబడిన సందర్భంలో ఆ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తికి పంపాలన్న అభిప్రాయాన్ని గత డిశంబరులో ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ వెల్లడించింది.

రాజ్యసభ శీతాకాల సమావేశంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు కాంగ్రెసు సభ్యుడు శ్రీ బిపిన్ పాన్ దాస్ తెచ్చిన సవరణకు అనుగుణంగా మంత్రుల కమిటీ అభిప్రాయం వుంది.

ఈ కమిటీ తుది నిర్ణయం తీసుకుని రేపు రాజ్యసభలో ఆ నిర్ణయాన్ని ప్రతిపక్షాల నాయకులను సంప్రతిస్తున్నారు.

మంత్రుల కమిటీ అభిప్రాయానికి ప్రధాని ఏలాంటి ఆక్షేపణ తెల్పలేదని తెలుస్తున్నది. ఈ కమిటీలో క్రియాశీలు మధు దండవతే, రవీంద్ర వర్మ, జార్జి ఫెర్నాండెస్, ఎల్. కె. అడ్వాని వున్నారు.

## పరకాల సూపర్ బజార్లో డబ్బు దుర్వినియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: పరకాల సూపర్ బజార్‌లో సేల్స్‌మన్ ధన దుర్వినియోగం చేశాడనే ఆరోపణపై విచారణాధికారి నివేదిక వారం రోజులో ఖరారు కాగలదని, ఆ తరువాత సివిల్ క్రిమినల్ చర్యలన్నిటినీ తీసుకుంటామని సహకార శాఖమంత్రి శ్రీ ఎన్. అమరనాథరెడ్డి సోమవారం ఉదయం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు నమ్మయ్య, సల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బి. సుందర రామిరెడ్డి, శ్రీమతి కె. ప్రభావతమ్మల ప్రశ్నకు సమాధానమిస్తూ, గుస్సల భూమయ్య అనే ఈ సేల్స్‌మన్ రు. 15 వేల చిల్లర దుర్వినియోగం చేశాడని, ఖచ్చితంగా ఎంత మొత్తం దుర్వినియోగం అయిందనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని మంత్రి చెప్పారు.

నిందితుడు ప్రస్తుతం పరారీలో వున్నాడని, బట లు విక్రయించే కౌంటర్‌వద్ద ఇతను సేల్స్‌మన్‌గా వుండేవాడని, విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును బిల్స్ చూపకుండా దుర్వినియోగం చేశాడని మంత్రి చెప్పారు.

ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఖచ్చితమైన వివరాలు తెలియగానే కేసు నమోదు చేస్తామని వారు చెప్పారని శ్రీ అమరనాథరెడ్డి తెలియజేశారు.

# ప్రాజెక్ట్‌ల క్రింద మునిగిపోయే భూములకు పరిహారం విషయంలో త్వరలో నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద మునిగిపోయే భూములు, ఇళ్ళకు పరిహారం గురించి, ప్రత్యామ్నాయ సదుపాయాల కల్పన గురించి మంత్రిమండలి ఉపసంఘం త్వరలోనే ఒక నిర్ణయం చేయనున్నదని, అన్ని ప్రాజెక్టులకు ఒకే విధమైన పద్ధతులను నిర్దేశించడం జరుగుతుందని భారీ నీటి పారుదల శాఖమంత్రి శ్రీజి. వి. సుధాకర రావు సోమవారం ఉదయం శాసనసభలో చెప్పారు.

శ్రీ కె. ఏ. ఎస్. భుక్త, శ్రీమతి కె. ప్రభావతమ్మల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ విషయంలో నిర్ణయం జరిగే లేదని ప్రకటించడం సాధ్యంకాదని, మంత్రిమండలి ఉపసంఘం విషయాన్ని పరిశీలిస్తున్నందువల్ల తాము ప్రకటించడం సమంజసం కూడా కాదని మంత్రి చెప్పారు.

శ్రీ భుక్త ప్రశ్నకు అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, వంశధారా ప్రాజెక్టు రిజర్వాయర్ క్రింద 21 గ్రామాలు మునిగిపోతాయని శ్రీ సుధాకరరావు తెలియజేశారు. అయితే ఎన్ని ఇళ్లు, భవనాలు మునిగేది ఎంత భూమి మునిగేది వివరాలు ఇంకా అందలేదని దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

వంశధార ప్రాజెక్టు 2 వ దశ క్రింద కేరమండలంవద్ద ఈ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతోందని అంతకుముందు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఆర్. నాగభూషణం తెలిపారు.

వంశధార ప్రాజెక్టు 2 వ దశ అంచనాలకు ఆమోదం అభించినమీదట మాత్రమే పునరావాస కార్యకలాపాల గురించి పరిశీలన జరుగుతుందని, తాత్కాలిక అంచనాలలో పునరావాసానికి రు. 9.65 లక్షలు కేటాయించబడింధని లయాన చెప్పారు. ఇందులో కొత్త గ్రామాలకోసం భూముల స్వాధీనానికిరు. 4.5 లక్షలు, దీనిని పునరావాసయోగ్యంగా సూర్చడానికి, లోడ్లు, బావులు, పాటశాల భవనాలవంటి వాటి నిర్మాణానికి రు. 4.8 లక్షలు, పాత గ్రామాలనుంచి కొత్త గ్రామాలు నెలకొల్పటానికి వస్తువుల తరలింపునకు రు. 30 వేలు వినియోగించబడతాయని ఆయన తెలిపారు. రెవెన్యూశాఖ పునరావాస కార్యక్రమాన్ని చేపట వలసి వుంటుందని చెప్పారు.

సోమశిలప్రాజెక్టు క్రిందమునిగే ప్రాంతంలో ప్రభుత్వఇళ్లు కిటికీ కాలనీలలో నివసిస్తున్న పారిజన, గిరిజన కుటుంబాల సంఖ్యకుసంబంధించి శ్రీమతి ప్రభావతమ్మ ప్రశ్నకు సమాధానమిస్తూ పారిజనులకోసం ఎస్టేలలో 50 ఇళ్లు, కొలపాడు 92 ఇళ్లు నిర్మించబడ్డాయని, గిరిజనులకోసం అక డ ఇళ్లను కట్టలేదని ఆయన చెప్పారు.

వీరికి పునరావాసం కల్పించే విషయం ప్రభుత్వం పరిశీలనలో వున్నదని చెప్పారు.

అయితే పునరావాసం విషయంలో పారిజనులు గిరిజనులనే తేడా లేకుండా అందరికీ ఒకే విధమైన ఏర్పాటు జరుగుతుందని మంత్రి శ్రీ సుధాకరరావు చెప్పారు. పారిజనులు, గిరిజనులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి ఇతర శాఖలు వున్నాయన్నారు.

## అసూర్యంపశ్యగా పడివున్న నిజాం సంపద

హైదరాబాదు, ఫిబ్రవరి 19: నిజాం ప్రభువుల సామంతుడు సాలార్‌జంగ్ పేకరించిన అమూల్యవస్తు సంపదను ప్రదర్శనశాలలో పెట్టి వందాన వేలకొద్దీ విదేశీయులు స్వదేశీయులు వాటిని దర్శించే అవకాశం కలిగిందని, నిజాం నవాబులు ప్రపంచం అంతటా తిరిగి సేకరించిన అమూల్య ఐశ్వర్య సంపద నిక్షిప్తమై అక్కడక్కడ భవనాలలో అసూర్యంపశ్యగా పడి ఉండటం బాగులేదని నవాబు నాదర్ అలీ మీర్జా ప్రధాని మురార్జీదేశాయికి ఒక వినతి పత్రాన్ని పంపుతూ అందులో ఈ సంపదను అంతా సేకరించి ఒక ప్రదర్శనశాలలో ఉంచవలసిందిగాను, అది ప్రజల సొత్తని, తరతరాలుగా ప్రజలు చూచి ఆనందించవలసినదిగాను ఉండవలసిందని ఆయన కోరారు.

శ్రీ మీర్జా నిజాం ప్రభువుల కోవలో చివరి లాకుమార్తె శ్రీమతి ఫతిమాపాజాభర్త, వజ్రాలు, ఆనితర లభ్యమైన కత్తులు, కటార్లు బంగారు, వెండి ఆభరణాలు, ప్రాపిట్ కుమార్తె ఫతిమా ధరించే బ్రేతవస్త్రం, రోల్స్‌రాయిస్ కారు ఇస్లాం పవిత్ర క్షేత్రాల సమానాలు, మొగలాయిలు చేత్రివాతలోనున్న ఖురాన్ వ్రాతప్రతులు ఇవన్నీ ప్రభుత్వం భద్రపరచకపోతే అవి ఇతరుల చేతిలో పడి విదేశాలకు చేరిపోతాయని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

నగరంలో ఉన్న నిజాం నవాబుల భవనాలన్నిటిని స్వాధీనపరచుకొని వాటిని వస్తువ్రదర్శన శాలలుగా రూపొందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# చైనాతో చర్చల ప్రసక్తిలేదు: హానోయ్ రేడియో ప్రకటన

హాంకాంగ్, ఫిబ్రవరి 19: సరిహద్దు యుద్ధంపై చైనాతో వియత్నాం చర్చలు జరుపబోదని, చైనా దురాక్రమణదారులను తమ భూభాగం నుంచి గెంటివేసే వరకూ పోరాడతామని హానోయ్ రేడియో ప్రకటించింది. వియత్నాం భూభాగాన్ని చైనా సైన్యాలు ఆక్రమించుకుని వుండగా వారితో చర్చలు జరుపదానికి ఏమున్నదని అని హానోయ్ రేడియో ప్రశ్నించింది.

దోపిడి దొంగ కత్తి చూపి గృహస్థునితో చర్చలు జరుపమని బలవంత పెట దానికీ దీనికి ఏమీ భేదం లేదు— అని వివరించింది.

వియత్నాం సైన్యం చొరబాటుకు సమాధానంగా ఎదురు దాడులు జరుపుతున్నట్లు చైనా ప్రకటించడాన్ని ప్రస్తావిస్తూ, చైనా నాయకులకు మించిన అబద్ధాల కోరులు ప్రపంచంలోనే లేరని హానోయ్ రేడియో విమర్శించింది.

### కంబోడియాతో ఒప్పందం

కంబోడియాలో వియత్నాం శాంతి, సహకార ఒప్పందంపై సంతకాలు జరిగినట్లు కూడా హానోయ్ రేడియో ఆదివారం నాడు ప్రకటించింది. వియత్నాం— కమ్బోడియా మధ్య కొంతకాలం క్రితం ఇలాంటి ఒప్పందమే జరిగింది.

చైనా అనుకూల పోల్‌పాట్ ప్రభుత్వ పతనానికి కారణమైన కంబోడియాలో పోరాటంలో లక్షమంది వియత్నాం సైనికులు పాల్గొన్నట్లు పరిశీలకుల అంచనా. వియత్నాం అనుకూల ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఈ సైనికుల సంఖ్య పెరిగినట్లు కూడా చెప్తున్నారు.

### ముందుగానే తెలుసుకున్న అమెరికా

వియత్నాంపై చైనా దాడి జరుపబోతున్నట్లు అమెరికా గూఢచారి సంస్థలు అధ్యక్షుడు కార్టర్‌కు తెలిసినట్లు అమెరికా సర్కిలక్ 'న్యూయార్క్ టైమ్స్' వెల్లడించింది.

# మదనపల్లి సంఘటనపై డి.ఐ.జి. దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 19: మదనపల్లెలో గతవారం డిసెంబర్ 20వ తేదీన జరుగుతున్నపై ప్రైవేటువ్యక్తి కాల్పులు జరుపడానికి దారితీసినపూర్వాపరాలను, పోలీసులు ఇంతవరకు అతన్ని అరెస్ట్ చేయకపోవడానికి గల కారణాలను విచారించేందుకుపోలీస్ డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను ఆదేశించామని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి తెలియజేశారు.

శాసన మండలిలో శ్రీయుతులు డి. సూర్యప్రకాశరెడ్డి, కె. రోశయ్య, డి. జగన్నాథరాజు, ఎం. బాల కృష్ణమ్మ, కె. ఎల్. మహేంద్ర ఎ. శ్యామసుందరరావు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి పై విషయం చెప్పారు.

ఇటీవల విద్యార్థులు తమను కలిసినప్పుడు వారిపైగల కేసులను ఉపసంహరించుకోవడానికి వారు సమ్మెను విరమించడానికి అంగీకరించారని, అపాకీ కాల్పులలో చేయిపోగొట్టుకున్న వ్యక్తికి నష్టపరిహారం చేయబడుతోందనీ, అతనికి సహాయం చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

# ఎమర్జెన్సీ నేరాల విచారణకు మొదట 2 ప్రత్యేక కోర్టులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: ఎమర్జెన్సీలో దేశంలో ఉన్నత స్థాయి ప్రభుత్వ, రాజకీయ పదవులలో వున్నవారు చేసిన నేరాలను విచారించేందుకు ప్రభుత్వము మొదట రెండు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయ దలచింది.

ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు పార్లమెంటులో ప్రభుత్వం ప్రవేశ పెట దలచిన బిల్లు సాధారణంగా సుప్రీంకోర్టు పరిశీలించిన బిల్లు మాదిరిగానే వుంటుంది.

ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని రీత్యా చెల్లుతుందన్న అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు వెల్లడించి వుంది. సుప్రీంకోర్టు చూపెట్టిన లోపాలు బిల్లులో లేకుండా చేసేందుకు అవసరమైన సవరణలు చేయబడుతాయి.

ఎమర్జెన్సీ అత్యాచారాల పరిశీలనకు ఇదివరకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన షా కమిషన్, యితర కమిషన్‌ల విచారణ తరువాతనే చర్యలు ఉంటాయి. బిల్లు.

మామూలు క్రిమినల్ కోర్టులలో కేసులు పేరుకు పోయినందున, ఎమర్జెన్సీ నేరాలను మాత్రమే విచారించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేస్తే ఎమర్జెన్సీలో నేరాలుచేసినవారి విచారణ శీఘ్ర గతిని జరుగుతుందని ప్రభుత్వ అభిప్రాయం.

సుప్రీంకోర్టు కు పంపిన బిల్లు, గత ఆగస్టులో లోక్ సభలో జనతా పక్షపు శ్రీ బీజీ మహాజన్ ప్రవేశ పెట్ట న బిల్లు మాదిరిగానే వుంది.

ఒక్కొక్క ప్రత్యేకకోర్టు కు ఒక న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇందుకు భారత ప్రధాన న్యాయమూర్తి సమ్మతిని పొంద వలసి వుంటుంది. ప్రత్యేక కోర్టులు లుంచే తీర్పులపై గాని, ఉత్తర్వులపై గాని, చేసుకునే అప్పీళ్లను సుప్రీంకోర్టు వాన్నవాలను, చట్టాన్ని బట్టి విచారిస్తుంది.

# వియత్నాంపై చైనా దండయాత్ర: జి. డి. ఆర్ ఖండన

మాస్కో, ఫిబ్రవరి 19: వియత్నాంపై చైనా జరిపిన దాడిని తూర్పు ప్రాంతం

## గంటల పంచాంగం

1979 ఫిబ్రవరి 20 మంగళవారం శ్రీశార్వరి సంవత్సర మాఘ మాస బహుళ అష్టమి సా. 6—20, ఆరుద్ర రాత్రి గం. 11—31, వర్జ్యం మ. 4—54 నం 6—26 మ.

1979 ఫిబ్రవరి 21 బుధవారం బహుళ నవమి సా. 4—54, శతభిషం రా. 10—36, వర్జ్యం మ. 6—08 నం.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1968 - 1972)

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సురవర యప్రియము లవి సుజనులెడలు దా
రొరులకు దగ సేయకునికి
నరయ నుపాయంబు ధర్మనయము ఇల్లన్,
(మహాభారతము)

శ్రీకాళీయుక్త నామసం. సౌమ్యబహుళ అష్టమి మంగళ వాసర

## చీనాకి హెచ్చరిక

చీనాకి సోవియట్ యూనియన్ తోటి కమ్యూనిస్టు దేశం వియత్నాంమీద దాడి జరుపుతున్నందుకు హెచ్చరించింది. అసలు వియత్నాం కొంతకాలం కింద మరొక కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కంబోడియాలో పడగొట్టినందుకు చీనాకి కోపంవచ్చింది. అందుకే ఇప్పటిచర్యకి పూనుకున్నట్లు చెప్పబడుతోంది. సుమారు ఇరవయిరెండేళ్ల కింద రష్యాబలాలు హంగేరియాలో చెలరేగిన ఒక ఉద్యమాన్ని అణచివేశాయి. ఈ సందర్భాలలోనూ ప్రపంచంలో ఎన్నోరకాల సంచలనాలు చెలరేగాయి. పాశ్చాత్య దేశాలుగా పిలువబడుతున్న వాటిలో అధిక సంఖ్యాకులు రష్యా చర్యని ఖండించారు. కమ్యూనిస్టు పార్టీలు అధికారంలో వున్న ఎన్నో దేశాలలో సహజంగా, ఖండన వెలువడలేదు. హంగేరి, చెకోస్లవేకియాలముందు చీనాయే టిబెట్టుని స్వాధీనపరచుకున్నప్పుడు పండిత నెహ్రూ ఆ పాతం ఎప్పుడూ చీనాకి చెందినదే అని సమర్థించారు. కాని టిబెట్టు మతనాయకుడు దలయిలామాకి భారత దేశంలో శరణ్యం లభించింది. బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి దేశాలు చాలాకాలం గానే సామ్రాజ్యాలని నడిపి తెండవ ప్రపంచయుద్ధం అనంతరం వాటిని వదులుకున్నాయి. హంగేరీ ఉదంతం జరిగిన సంవత్సరమే ఈ తెండు దేశాలూ ఈజిప్టుమీద దాడి చేశాయి. ఆ సందర్భాలలో అమెరికా, రష్యాలు వాటిని ఖండించాయి. న్యూఢిల్లీలోని, ఆ స్థితిలో యాలు తప్పుపట్టలేక పోయాయి. భారత దేశం సూయజ్‌కాలువ ఉదంతం విషయంలో గట్టిపైఖరిని అవలంబించినప్పటికీ హంగేరీ, చెకోస్లవేకియా విషయంలో మొహమాటు పడినమాటు నిజం. 1962లో భారత దేశానికి, చీనాకి సంఘర్షణ ఏర్పడింది. అప్పుడు ఈదేశం రష్యా సహాయాన్ని కాక అమెరికా సహాయాన్ని కోరింది. ఇటీవల కంబోడియామీద వియత్నాం దాడిచేసినప్పుడు భారత దేశం ఉదాసీనంగానే వుండిపోయింది. ఇప్పుడు మాత్రం ప్రధానమంత్రి శ్రీ దేశాయ్ చీనా సేనలు వెనక్కి వెళ్లాలని అంటున్నారు. విదేశాంగ మంత్రి శ్రీ వాజపేయి తమ చీనా పర్యటన కొనసాగించకుండా స్వదేశానికి తిరిగి వచ్చేశారు. పదిఇరవయి సంవత్సరాలలో అంతర్జాతీయ రాజకీయాలలో వచ్చిన పెద్ద మార్పులలో కమ్యూనిస్టు పార్టీల ప్రభుత్వాలు నిర్వహించే దేశాల మధ్య వచ్చిన విభేదాలు అతి ముఖ్యమయినవని అనవచ్చు. అమెరికా, రష్యా మధ్య ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రంగావున్న కాలంలో భారతదేశం తటస్థ దేశంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పబడేది. ఇప్పుడుకూడా అదేవైఖరి ప్రదర్శింపబడుతున్నదని అనటంలో సందేహంలేదు. ఇదీ అమీన్, మాజీ ఇరాన్‌షా వంటి వారితో రష్యా స్నేహంగా వున్నట్లే చీనా కూడా సిద్ధాంతాలతో సంబంధం లేకుండా కొందరితో స్నేహంగా వుంటోంది. వియత్నాం వారు విదేశాల పిత్తనాన్ని ఎప్పుడూ సహించనివారుగా పేరు పొందినవారు. గమనించవలసిన దేశాభిమానం ఇతరులకి ఉంటుందని వారు అర్థం చేసుకుంటే మంచిది. ఈ యదార్థాన్ని ఇతరులు సయితం గుర్తించాలి.

# కృష్ణానదీ జలాల మళ్లింపు సమస్య

శ్రీ వెంగళరావుగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులతో ఒక్కొక్క రాష్ట్రం కృష్ణ జలాలలో 5 టి. ఎం. సి. అడుగుల నీటిని అంటే మొత్తం 15 టి. ఎం. సి. అడుగుల నీటిని మళ్లించాలని తీర్మానించడం జరిగింది. రాష్ట్ర విద్యుత్తరా నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ వోలిశెట్టి రాజారావు మద్రాసులో మాట్లాడుతూ "కృష్ణ జలాల మళ్లింపు విషయాన్ని మరికొన్ని ప్రభుత్వం చేసిన ఒప్పందం ప్రస్తుత ప్రభుత్వ గౌరవిస్తుందని" తెలియజేశారు. ఈ మధ్యనే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు మధ్య కృష్ణ జలాల సమస్యపై విషయాన్ని చర్చలు జరిగినట్లు కూడా తెలుస్తోంది. కృష్ణ జలాలను శ్రీశైలం నుంచి పోతిశెట్టి వరకు, అక్కడ నుంచి మద్రాసుకు తీసికొని వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని శ్రీ వెన్నారెడ్డిగారు తెలియజేశారు.

ఇప్పుడు గమనించవలసిన విషయమేమనగా, ఇచ్చిపుడో జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందానికి ప్రకారం రాయలసీమ ప్రాంత వ్యవసాయార్థమై, కృష్ణ నదీ జలాలను మళ్లింపజేయడానికి వీలున్నదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారంటున్నారు. కాని అలాంటిదేమీ లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ మహాశారరావుగారంటున్నారు. ఏదయినప్పటికీ ఈ ఒప్పందానికి పూర్తి వివరాలు ఆంధ్ర ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. ఈ ఒప్పందం ప్రకారం మద్రాసుకు మంచినీటి సరఫరా చేసే కార్యక్రమం మన రాష్ట్ర ప్రభుత్వము నాట్కోకానికి నిలబెట్టినట్లు, మరోకాలువ ద్వారా రాయలసీమ ప్రాంత వ్యవసాయానికి కావలసిన నీటిని సరఫరా చేయడానికి చెంటనే ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఇలా కాక్యా జరుగు వివరాలు త్వరలో కేంద్రప్రభుత్వానికి తెలియజేయటమేగాక చిత్తగించవలెను. కృష్ణ జలాల రాయలసీమ ప్రాంతానికి మళ్లించినవారు, 4 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి వీలవుతుంది. ఆ ప్రాంతమంతటా పచ్చగా కళకళలాడుతూ ఉంటుంది. మన కళ్లముందు జరిగే పనులు చేతిలో పెట్టుకొనడమంటే మనం మనం పనిచేసినట్లే. రాష్ట్ర ప్రభుత్వం కూడా జాగరూకతతో వ్యవహరించాలి.

ఆంధ్ర ప్రాంతానికి నాయకులెందరో ఉన్నారు. ఈ ప్రాంతానికి నాయకత్వం లేదు. మొదటి నుంచి చూడగలుగుతూ వస్తే, ఆంధ్ర ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయం వల్ల జరిగినంత అన్యాయం ఇతరుల వల్ల జరగలేదని స్పష్టమవుతుంది. ఆంధ్ర ప్రజలంతా మేలుకొని ఉండి కృష్ణ నదీ జలాల మళ్లింపువల్ల రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరగకుండా చేయవలసిన తరుణమొస్తున్నట్లుంటుంది.

(అయిపోయింది)

-టి. హనుమంతరావు.

## "సంగీతం"

పండిత పామరులందరి నుదిలో వీణలు మ్రోగించి ఆనంద డోలికలలో ముంచెత్తి రంజింపజేసే మహాత్తరమైనదే కళ 'సంగీతం.'

వంతదారన్నా పవన తొనల కన్నా
జాంటి లేనికన్నా, అన్నువ కన్నా
చెరుకు రసము కన్నా చెలిమాట తీపిరా

అని వేమన యోగి అన్నాడు. కాని వీటన్నిటికన్నా మధురాతి మధురమైనది సంగీతమే అని చెప్పవచ్చును. కటిన శిలలాంటి బండరాతి గుండెలను సైతం కరగించే కమ్మని గుణం సంగీతంలోనే ఉంది. దేవగాయకుడైన తుంబురుడు, నారదుడు సంగీతాన్ని ఆలపిస్తూంటే శేషపాన్పుపై శ్రీ మహావిష్ణువు నవ్వళించి, ఆస్వాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. సంగీతముపై గల మక్కువతో ద్వాపరయుగమున శ్రీకృష్ణుడు మురళిని వాయిస్తూంటే గోపికలు మైమరచి సరవశముతో నృత్యాలు చేసినారట.

ప్రాచీన కాలమున ప్రజా పాలకులైన చక్రవర్తులు, మహారాజులు తమ ఆస్థాన కళాకారులు, మహాకవులు తమ ఆస్థాన కళాకారులు.

ఆధునిక గమనించదగిన విషయమేమనగా, ఇచ్చిపుడో జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందానికి ప్రకారం రాయలసీమ ప్రాంత వ్యవసాయార్థమై, కృష్ణ నదీ జలాలను మళ్లింపజేయడానికి వీలున్నదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారంటున్నారు. కాని అలాంటిదేమీ లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ మహాశారరావుగారంటున్నారు. ఏదయినప్పటికీ ఈ ఒప్పందానికి పూర్తి వివరాలు ఆంధ్ర ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. ఈ ఒప్పందం ప్రకారం మద్రాసుకు మంచినీటి సరఫరా చేసే కార్యక్రమం మన రాష్ట్ర ప్రభుత్వము నాట్కోకానికి నిలబెట్టినట్లు, మరోకాలువ ద్వారా రాయలసీమ ప్రాంత వ్యవసాయానికి కావలసిన నీటిని సరఫరా చేయడానికి చెంటనే ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఇలా కాక్యా జరుగు వివరాలు త్వరలో కేంద్రప్రభుత్వానికి తెలియజేయటమేగాక చిత్తగించవలెను. కృష్ణ జలాల రాయలసీమ ప్రాంతానికి మళ్లించినవారు, 4 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి వీలవుతుంది. ఆ ప్రాంతమంతటా పచ్చగా కళకళలాడుతూ ఉంటుంది. మన కళ్లముందు జరిగే పనులు చేతిలో పెట్టుకొనడమంటే మనం మనం పనిచేసినట్లే. రాష్ట్ర ప్రభుత్వం కూడా జాగరూకతతో వ్యవహరించాలి.

ఆంధ్ర ప్రాంతానికి నాయకులెందరో ఉన్నారు. ఈ ప్రాంతానికి నాయకత్వం లేదు. మొదటి నుంచి చూడగలుగుతూ వస్తే, ఆంధ్ర ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయం వల్ల జరిగినంత అన్యాయం ఇతరుల వల్ల జరగలేదని స్పష్టమవుతుంది. ఆంధ్ర ప్రజలంతా మేలుకొని ఉండి కృష్ణ నదీ జలాల మళ్లింపువల్ల రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరగకుండా చేయవలసిన తరుణమొస్తున్నట్లుంటుంది.

(అయిపోయింది)

-టి. హనుమంతరావు.

## మనసినిమాలు

(రు.10 బహుమతి పొందిన రచన)

### వజ్ర శరీరం!

మనకు పైటింగోలో చిన్నగాయంఅయినా దాని మధ్య శాశ్వతంగా ఉంటుంది. పిరోకి పెద్ద పెద్ద గాయాన్నైనా ఆ వజ్రశరీరము మీద మచ్చలే ఉండవు!

నూనె వెంకటేశ్వర్లు, గుంటూరు.



## మాటలు సమస్య

(ఈ క్రింది 'మా వూరి సమస్య' సంపాదకుడందరికీ ఒక నెలరోజుల పాటు అంతర్జాతీయ వంపుతాయి. కొత్తకార్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు విడివిడిగా ఏదో ఒకటి పంపగలవని. ఈ సమస్య పోస్టు బాక్సుల సంబంధ మాత్రమే (వాసి శింగనమలయానం.)

### పెద్దమరిపీడు సమస్య

మాఊరికి సరయిన రోడ్డు, బస్సు సౌకర్యాలులేక 10 కిలో మీటర్ల దూరం నడవక తప్పటం లేదు.

కె. పాపయ్యంతయ్య శెట్టి, పెద్దమరిపీడు, వయా గోనెగుండ్ల, (కర్నూలు).

### మిర్జాపూర్‌లో....

. . 6000 మంది జనం వుంటారు. మాకు నల్లా, విద్యుత్ సౌకర్యాలు సరిగా లేవు.

శ్రీమతి మలకొండ వరదాదార్య, ఎం. ఒ. ఎల్. (తెలుగు పండితులు) జి. పి. ఉ. పి. మిర్జాపూర్, జహీరాబాద్ తాలూకా (మెదక్)

### విట్టంరాజుపల్లె కొరత

ఇక్కడ జనాభా 2000 దాకా వుంటుంది. పోస్టాఫీసు లేదు.

కందరాల పెండురంగశర్మ, విట్టంరాజుపల్లె, విసుకొండ తాలూకా (గుంటూరు).

హైదరాబాదు, ఫిబ్రవరి 19: విశాలాంధ్ర బుక్ హౌస్ ఆధ్వర్యాన ఆబిడ్స్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనానికి సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖల మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఈనెల 12న ప్రారంభించారు. ఈ ప్రదర్శనం ఈనెల 22 వరకు జరుగుతుంది.

న్యాయిల పరంపరలో భారత జట్టు 1—0 తో కెన్ సీరీస్‌ని, రబ్బర్‌ని సాధించినందుకు మన జట్టు కు నా అభినందనలు. భవిష్యత్తులో కూడా మన జట్టు నూతన నాయకుడు సునీల్ గవాస్కర్ నేతృత్వంలో ఎన్నో ఘన విజయాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను.

వేమూరి సత్యసూర్య వేంకట రామారావు, ఆనందాంధ్రపురం (శ్రీకాకుళం) 532185

### బోగిని ప్రవేశపెట్టాలి

ఆర్యా! నిడదవోలు — భీమవరము బ్రాంచిలైనునుండి రాజధాని హైదరాబాద్ ప్రయాణము చేయు ప్రయాణికులు ఎన్నో ఇక్కట్లకు గురి అగుచున్నారు. కోణార్క్ గోదావరి ఎక్స్‌ప్రెస్ లో ఉన్నప్పటికీ బెర్త్‌లు కాని సీట్లుగాని ముందుగా రిజర్వేషన్ చేయించుకొనుటవలన దొరకడములేదు. వాణిజ్య పరిశ్రమిక ప్రాంతములైన ఈ బ్రాంచి మార్గములో పూర్వము నెం 44 ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాద్ బోగీలు ఉండెవి. కనుక నేడు కాకినాడ — మద్రాసు సూపర్ ఎక్స్‌ప్రెస్‌కు హైదరాబాద్ సూపర్ బోగీలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

వడ్డి వెంకటరమణ కేర్ సుబ్బారావు రోటరీ క్లబ్బు ఎదురుగ రణజు.

# వార్తాకదంబం

### యువజన కళాకేంద్రం కవి సార్వభౌమోత్సవం

ఆంధ్రాబ్యాంకు పౌర సంబంధాల అధికారి శ్రీ కె. వి. భాస్కరరావు శాఖ అధ్యక్షతన ఇటీవల కైలీ నిలయంలో యువజన కళా కేంద్రం 5 వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కావలి మండలి సభ్యుడు శ్రీ కె. కేశవరావు, తెలుగు చలనచిత్ర దర్శకుడు శ్రీ డి. కృష్ణ, వనితా మహా విద్యాలయ కార్యదర్శి డా. వి. ప్రభావతి శాస్త్రి ప్రసంగించారు.

తొలుత యువజన కళా కేంద్రం కార్యదర్శి శ్రీ సత్య నారాయణ చదవ సంకుంలాని కార్య క్రమాలు గురించి వివరించారు. శ్రీ ఆర్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

### రాయలసీమ కార్మిక రిక్రూటింగ్ సంస్థ

ఎగుమతులో కార్మికులను రిక్రూట్ చేయునే గ్రామసీమ కార్మిక రిక్రూటింగ్ సంస్థకు మాజీ మంత్రి, భారత్ సేవక్ సమాజ్ చైర్మన్, ఆనంద మద్యుడు శ్రీ డి. మునుస్వామి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు శ్రీ మహమ్మద్ ఆసీదుల్లా మహమూద్ అధ్యక్షత వహించారు.

### ఇన్సాస్ నూతన కార్యవర్గం

గత నెలలో తిరుపతిలో భారత్—రష్యా సాంస్కృతిక సంఘం 10వ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగినపుడు క్రింద నారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ జి. రాజారాం (రాష్ట్ర ఆర్థిక మంత్రి) ఉపాధ్యక్షులు — శ్రీయుతులు ఎం. మాణిక్యరావు, (రోడ్లు భవనాల శాఖామంత్రి) పి. ఆర్. మాధవరావు, ఆర్. భాస్కర్ నాయుడు, గుమ్మడి వెంకటేశ్వరరావు, డా. దాశరథి, ఆచార్య దోణప్ప, శ్రీమతి జమునా రమణారావు, శ్రీయుతులు భాట్టం శ్రీరామమూర్తి, సి. హెచ్. రాజేశ్వరరావు, శ్యామ సుందర రావు, డా. జి. రామిరెడ్డి, పత్తి శేషయ్య, డా. పి. మధుసూదన శాస్త్రి, డా. కోటారెడ్డి, వడ్లమూడి గోపాల కృష్ణమూర్తి, కె. వి. నారాయణ రావు, పి. వి. రాఘవయ్య, జి. కృష్ణమూర్తి, బి. సదాశివన్, ఖానా, ఎస్. నరసప్ప, పి. జనార్దన రెడ్డి, మనోహరాజు సత్యేవా, అనీజ పాషా, కె. ఎం. ఖాన్, జి. కాట్రగడ్డ పున్నయ్య చౌదరి, ఎ. ప్రభాకరరావు, (పత్రికా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి) డా. వి. ప్రతాపరావు ప్రధాన కార్యదర్శులు —శ్రీయుతులు వి. శ్రీకృష్ణ, బి. కృష్ణ (పార్లమెంటరీ కార్యదర్శి), కార్యదర్శులు శ్రీయుతులు పి. ధర్మారావు, కోసాని నారాయన, జి. నాగేశ్వరరావు, మహాబూబ్‌ఆదం, డా. పి. విఠరకేవిని కుమారి, కోశాధికారి—శ్రీ సీతారామారావు.

### ఉచిత నేత్రచికిత్సా శిబిరం

అనంతపురంజిల్లా కదిరి తాలూకా తలుపుల గ్రామం జిల్లాపరిషత్ హైస్కూల్లో మార్చి 3 4 తేదీల్లో కంటి పరీక్షలు కంటి ఆపరేషన్లు ఉచితంగా 'నేత్రదాత' డాక్టరు గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి యితర డాక్టర్ల సహాయంతో నిర్వహిస్తారు. ఆపరేషను చేయించుకొన్న వారికి ఉచిత భోజన వసతి స్థానిక దాతలు ఏర్పాటు చేశారని ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి జి. ఎస్. లక్ష్మి సెక్రటరీ శ్రీమతి ఏ. సత్యవతి తెలిపారు.

### ఆర్యవైశ్య సంఘం

అనంతపురం తాలూకా బుక్కరాయసముద్రం గ్రామం ఆర్యవైశ్య సంఘం కార్యవర్గంగా ఈ క్రిందవారిని ఎన్నుకున్నారు.

వి. నాగయ్య అధ్యక్షులు, కె. పి. రంగప్ప ఉపాధ్యక్షులు, కిల్లుమడి గోపాలయ్య కార్యదర్శి కె. వెంకటసెటి సహాయకార్యదర్శి, బి. వెంకటరామయ్య కోశాధికారి, కె. కె. వాసుదేవయ్య సభ్యుడు. (వ్య.వి.)

### సరోజినీనాయుడు జయంతి

అనంతపురం పౌరసంబంధ సమాచార శాఖ కార్యాలయంలో డా. సరోజినీనాయుడు శతజయంతి ఉత్సవ సంతర్పణంగా ఉర్దూ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు ఆధ్వర్యములో సభ జరిగింది.

### వ్యవసాయశాఖ సబ్జార్డినేటు అసోసియేషన్

అనంతపురం హైఅసోసియేషన్ కార్యవర్గ సభ్యుల ఎన్నికలు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ అధ్యక్షతనున జరిగాయి. ప్రభుత్వములో ఈ తరగతి సిబ్బందికి రావలసిన ప్రమోషన్లు పరిష్కరించుకొన్న వారికి ఉచిత భోజనం వసతి స్థానిక దాతలు ఏర్పాటు చేశారని ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి జి. ఎస్. లక్ష్మి సెక్రటరీ శ్రీమతి ఏ. సత్యవతి తెలిపారు.

### ఆర్యవైశ్య సంఘం

అనంతపురం తాలూకా బుక్కరాయసముద్రం గ్రామం ఆర్యవైశ్య సంఘం కార్యవర్గంగా ఈ క్రిందవారిని ఎన్నుకున్నారు.

వి. నాగయ్య అధ్యక్షులు, కె. పి. రంగప్ప ఉపాధ్యక్షులు, కిల్లుమడి గోపాలయ్య కార్యదర్శి కె. వెంకటసెటి సహాయకార్యదర్శి, బి. వెంకటరామయ్య కోశాధికారి, కె. కె. వాసుదేవయ్య సభ్యుడు. (వ్య.వి.)

### సరోజినీనాయుడు జయంతి

అనంతపురం పౌరసంబంధ సమాచార శాఖ కార్యాలయంలో డా. సరోజినీనాయుడు శతజయంతి ఉత్సవ సంతర్పణంగా ఉర్దూ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు ఆధ్వర్యములో సభ జరిగింది.

### డిటెంచర్ల పథకంపై ప్రచార సభ

మహబూబ్‌నగరానికి 8 కిలో మీ. దూరంలో ఉన్న అమిస్తాపూర్ గ్రామంలో ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం గ్రామీణ "డిటెంచర్ పథకం" కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ డాక్టర్ ఎన్. తారారావు సభ్యులు సుద్దేశించి సూచనలు 142 నుండి 180 కోట్ల వరకు విద్యుచ్ఛక్తి పద్దుపై ఖర్చు చేయవలసి రావటం చేత ఆర్థిక ఇబ్బంది ఎదురవుతోందని దీని నివారణకు గాను గ్రామీణ డిటెంచర్ పథకానికిగాను రు. 1.10 కోట్లు సేకరించవలసిందని సూచించారు.

జిల్లాకలెక్టర్ మహమ్మద్ మజహరుద్దీన్ ఇంతవరకు గ్రామీణ డిటెంచర్ పథకం క్రింద 7 లక్షల రూపాయలు సేకరించబడి అత్యధిక సంఖ్యలో సేద్యపు బావుల త్రవ్వకం గూడా చేపట్టటం జరిగిందని వివరించారు.

శాసనసభ్యులు (అచ్చంపేట) శ్రీ ఎన్. వర్షప్ప మహబూబ్‌నగర్ శాసనసభ్యుడు శ్రీ ఎం. రాంరెడ్డి, శ్రీ పార్థసారథి ప్రభృతులు గూడా ప్రసంగించారు.

ఐ. బసవరాజు వందన సమర్పణ చేశారు.

### 80 నెలలుగా జీతాలు లేని ఉపాధ్యాయుల గోడు

కడప జిల్లా ప్రొద్దుటూరు విజయ విద్యోదయ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 80 నెలలుగా జీతాలు చెల్లించని కారణంగా ఈ 15 నుండి ప్రెజిడెంట్ మేట్ ఎదురుగా నలుగురు ఉపాధ్యాయులు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. గతంలో ఈ పాఠశాల ఉపాధ్యాయులు రెండు పర్యాయములు సచివాలయం ముందు నిరవధిక నిరాహార దీక్ష చేసిన సందర్భాలలో విద్యాశాఖా మంత్రి శాసనసభలోనే హామీ లివ్వడం, నిరాహారదీక్షలను విరమింపజేయడం జరిగింది. మంత్రులు యిచ్చిన వాగ్దానాలు, నోటి మాటలు గానే ఉండిపోయాయి. తత్లోగా 5 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కూడా ఎగిరిపోయాయి. గత్యంతరం లేక ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. ఎం. జయాకర్ వి. ఎస్. రవికుమార్, వి. గురప్ప, జి. నారాయణ రెడ్డి నిరాహార దీక్షలో ఉన్నారు. ఈ శిబిరానికి శాసనమండలి సభ్యుడు శ్రీ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రారంభోత్సవం చేయగా శాసనమండలి సభ్యులు శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, కొల్లూరు కోటేశ్వరరావు, చలపతిరావు, పి. భుజంగరావు, ఉపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రుల దృష్టికి తెచ్చి సత్వర పరిష్కారాలకు తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

### విద్యార్థులచే రోడ్డునిర్మాణం

అనంతపురం పౌర గ్రాడ్యుయేట్ సెంటరుకు చెందిన ఆరవై మంది విద్యార్థులు జాతీయ సేవా పథకము క్రింద డాక్టర్ కె. వెంకటరెడ్డి నాయకత్వమున మడకశిర తాలూకా పత్తికుంట గ్రామంలో మధూడి—మడకశిర మెయిన్ రోడ్డుకు కలుపు రెండు కిలోమీటర్ల రోడ్డు పనిని చేపట్టారు.

శాసనసభ్యుడు శ్రీ కె. తిమ్మారెడ్డి శ్రమదాన రోడ్డు పనిని ప్రారంభించి ఒకగంట సేపు విద్యార్థులతో కలసి మట్టి పని చేశారు.

క్యాంప్ ఆఫీసరు శ్రీ పి. బయప్పరెడ్డి ధన్యవాదములు తెలిపారు.

### విద్యార్థుల సమ్మె

మదనపల్లి విద్యార్థులపై ఇందిరా కాంగ్రెస్ గూండాలు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కాల్పులు జరిపిన హంతకులను అరెస్టు చేయాలని విద్యార్థులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండు చేస్తూ 7 నుండి పట్టణములోని జిల్లాలోని అన్ని కాలేజీలు, హైస్కూళ్ళు నిరవధిక సమ్మెను ప్రారంభించాయి.

### లెక్చరర్లు వీడ్కోలు

కడపజిల్లా జమ్మలమడుగు జూనియర్ కళాశాల లెక్చరర్ శ్రీ టి. మధుసూదనదాసు కైకలూరు కళాశాలకు బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని వీడ్కోలు సభ జరిగినది. ఆయన స్థానంలో క్రొత్తగా వచ్చిన లెక్చరర్ కుమారి సుబ్బాలక్ష్మికు స్వాగత సమావేశం జరిగినది. సభకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. చలపతి అధ్యక్షత వహించారు. శ్రీ దాసు తనకు జరిపిన సత్కారానికి కృతజ్ఞతలు వ్యక్తపరచారు. సభకు ముందు అల్పాహార విందు జరిగినది. తొలుత శ్రీ కె. శివశంకర రెడ్డి స్వాగతం చెప్పారు.

### అజయ ఘోష్ వర్ధంతి

సి. పి. ఐ. మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ అజయ్‌ఘోష్ 70వ వర్ధంతి ఈనెల 20వ తేదీ హైదరాబాదులో జరుగుతుంది. రష్యా కమ్యూనిస్టు పార్టీ నుండి ఇద్దరు ప్రతినిధులు తమర్లంతితోపాటు వస్తున్నారు.



# వరంగల్ జిల్లాలో పరిశుభ్రత ప్రగతి

వరంగల్లు, ఫిబ్రవరి 19: వరంగల్లు జిల్లాలో 1978వ సంవత్సరం నవంబరు మూడు నెలలో రు. 30.74 లక్షల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 41 పిన్ పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయి. ఈ పరిశ్రమలు 260 మందికి ఉపాధి కలిగిస్తున్నాయి. 93 మంది సభ్యులతో రెండు పారిశ్రామిక సహకార సంఘాలను నమోదు చేశారు. ఈ సంఘాల మూల నిధుల పెట్టుబడి రు. 1.32 లక్షలు.

ఇవి కాకుండా రు. 4.5 లక్షల పెట్టుబడితో 29 మందికి ఉపాధి కల్పించే మరో ఆరు స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేశారు.

ఈ ప్రకటనలో ఉంది.

మేలో జరిగే బి. ఎ. బి.కాం., బి. ఎస్‌సి. పార్టు 2 (బాత నిబంధనలు) పరీక్షలకు మార్చి 10 లోగాను, అపరాధ సుంకంతో 17వ తేదీలోగాను ఫీజులు కట్టాలని నిత్యవిద్యాలయ అధికారులు తెలియజేశారు.

### వరంగల్లు ఎస్.ఎస్.యు జిల్లా ప్రసాద్ అధ్యక్షులు

అఖిలభారత జాతీయ విద్యార్థి యూనియన్ వరంగల్లు జిల్లా బ్రాంచికి శ్రీ ఎల్. ని. ఎస్. ఆర్. కె. ప్రసాదును అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర యూనిట్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ జలీల్‌పాషా ప్రకటించారు.

# లేఖలు

### సెన్సార్ బోర్డుకు సూచన

ఆర్యా! నేడు వస్తున్న తెలుగు సినిమాలలో స్వందర్భ భూయిష్ఠ మైన పాటలు యువతరం రేకెత్తించే అశ్లీల దృశ్యాలు ఇవి యువతరాన్ని చారా ఆకర్షిస్తున్నాయిదం అనటం సందేహంలేదు. దీని ప్రభావము బాలబాలికలపై కూడా దినదినాభివృద్ధి ప్రాకుతున్నది. కావున కుటుంబ సభ్యులందరూ సినిమాలు చూడలేక పాటలు కూడా వినలేకపోతున్నారు. సెన్సార్ బోర్డువారు ఈ విషయంలో కటినంగా వ్యవహరించాలని నువి.

మహమ్మద్ నసీద్ పాషా, 9—73, లక్ష్మీపేటనీధి, ఆలంపురం—509152

### అవమానకరమైన విషయం

ఆర్యా! బ్రిటన్ వెళ్లే భారతీయ మహిళలకు శీల పరీక్ష జరపడం చాలా అవమానకరమైన విషయము. ఇది భారత మహిళలకు తీరని అవమానంగా ఉంది. భర్తను కలుసుకోవడానికి వెళ్లిన ఒక స్కూలు టీచరుకు లేడీ డాక్టరు లేకుండా డ్రసింగ్ గౌను ఇవ్వకుండా కన్యాత్వ పరీక్ష జరపడం అనేది చాలా నీచంగా ఆలోచించవలసిన విషయము. ఈ కన్యాత్వ పరీక్ష కేవలం ఆసియా దేశాలకే పరిమితమయి ఉండటమనేది మరొక బాధించవలసిన విషయము.

భారత ప్రభుత్వము ఈ విషయాన్ని గురించి ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలని, మహిళల గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నాను.

పుల్లెంపాటి రవి, కె. వి. ఆర్. కళాశాల, నందిగామ (కృష్ణా)

### భారతజట్టుకు అభినందనలు

ఆర్యా! భారత్—వెస్ట్ ఇండీస్ టెస్టు మధ్య జరిగిన ఆరు టెస్టుల్లో మన భారత జట్టు 1—0 తో సిరీస్‌ని, రబ్

త్వరపడండి

మా సేవింగ్సు స్కీములో చేరి లాభం పొందండి.

నెలకు రు. 150 వంతున 20 నెలలు

అడ్వాన్సు డెలివరీ సౌకర్యం కూడ వీలు అవుతుంది. 'E' గ్రూపు త్వరలో ప్రారంభమవుతుంది. 'A' & 'B' గ్రూపులు పూర్తయినవి. 'C' గ్రూపులో 15 డ్రాలు, 'D' గ్రూపులో 8 డ్రాలు యిదివరకే తీయబడినవి.

సంప్రదించండి:

గుప్త ఆటో మొబైల్స్ (రజిస్టర్డు)

ఆథరైజ్డ్ డీలర్సు:

బాగేపల్లి నాగయ్య అండ్ సన్స్ బిల్డింగ్స్

హిందూపూరు - 515201 [ఏ. పి.]

ఫోన్: ఆఫీసు: 36 — రెసిడెన్సు: 249 & 355


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### 1979 మే నందు బాయిలర్ అటెండెంటుల పరీక్షలు

### నోటిఫికేషన్

(నెంబరు: A3/1930/79, తేది : 3—2—1979)

విషయం :— ఏ. పి. బాయిలర్ అటెండెంట్ నిబంధనలు 1956—I వ మరియు II వ తరగతి బాయిలర్ అటెండెంటుల పరీక్షలు 1979 మే నందు నిర్వహించబడునని ప్రకటింపబడినది.

1956 ఏ. పి. బాయిలర్ అటెండెంటు నిబంధనల క్రింద 1979 మే నందు నిర్వహింపబడు I వ మరియు II వ తరగతి బాయిలర్ అటెండెంటుల పరీక్షలకు హాజరు కాగోరు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పరీక్షలు జరుపబడు స్థలముల మరియు తేదీలు ఒక్కొక్క దానికి ఎదురుగా చూపబడినవి :—

| స్థలము. | | పరీక్ష నిర్వహింపబడు తేదీ: |
|---|---|---|
| 1. కాకినాడ. | ఇన్‌స్పెక్టర్ అఫ్ బాయిలర్స్‌వారి కార్యాలయము, కాకినాడ. | 1979 మే 9 మరియు 10. II వ తరగతి పరీక్షలు— 1979 మే 11 I వ తరగతికి. |
| 2. మిరియాలగూడా. | నిజాం షుగర్ ఫ్యాక్టరీ మిర్యాలగూడా. | 1979 మే 15 II డిటో— 1979 మే 16 I డిటో — |
| 3. హైదరాబాద్. | చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్‌బాయిలర్స్ వారి కార్యాలయము, ఏ.పి. హైదరాబాద్. | 1979 మే 18, 19 II వ—తరగతి పరీక్షలు. 1979 మే 20— I వ తరగతి పరీక్షలు. |

బాయిలర్ అటెండెంటుల కొరకు 1979 మే 7, 8, తేదీలలో కాకినాడ వద్ద ఒక రిఫ్రెషర్ కోర్సు నిర్వహింపబడును. ఈ క్రింద తెలిపిన అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

అర్హతలు :— 2 తరగతి బాయిలర్ అటెండెంటుల పరీక్షలు.

వయస్సు :— తేది : 30—3—1979 నాటికి 20 యేండ్ల వయసు పూర్తి కాబడి వుండవలెను. ఈ వయసును నిర్ధారణ చేయుడానికై మ్యూలు లీవింగ్ సర్టిఫికేటు, నిదర్శనము గాని, మెడికల్ సర్టిఫికేట్ గానీ మావవలెను.

సర్టిఫికేటు :— ఒక స్టీమ్ బాయిలర్‌పై ఫైర్‌మెన్ లేదా అసిస్టెంట్ ఫైర్‌మెన్ హోదాలో కనీసం 3 సంవత్సరములు పనిచేసి యుండవలెను. బాయిలర్ వుపయోగించే వారినుండి సర్టిఫికేటుయొక్క కాలము, బాయిలర్ సమూనా, బాయిలర్ యొక్క హీటింగ్ సర్ఫేసు, ఫైర్‌మెన్, అసిస్టెంట్ ఫైర్‌మెన్‌గా విధుల స్వభావము వగైరాల యొక్క వివరములతో సర్టిఫికేటు ఒరిజినల్ నందు దాఖలు పర్చవలెను. లేదా 3 సంవత్సరముల పాటు బాయిలర్‌లు మరియు ఇంజన్లమీద ఇంజను ఫిట్టర్‌గా పనిజేసి వుండి, ఇందు కనీసం 1 యేడు అసిస్టెంట్ ఫైర్‌మెన్‌గా పనిచేసి వుండవలెను.

లేదా

ఇండస్ట్రియల్, లేదా టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్ నుండి అతడు 3 యేండ్ల కోర్సుయొక్క శిక్షణ పూర్తి చేసి ఇందులో ఒక కనీ దాది కాలం, ఒక మిల్లు, లేదా ఫ్యాక్టరీ, లేదా ఒక ఇంజనీరింగ్ వర్క్‌షాపు యొక్క స్టీమ్ పవర్ ప్లాంటు యొక్క బాయిలర్ నిర్వహణలో అప్రెంటీసుగా నున్నట్లు ఒక సర్టిఫికేటు పొందివుండాలి.

పరీక్ష రుసుము :— రూ. 25—లు.

అర్హతలు :— 1 వ తరగతి బాయిలర్ అటెండెంటుల పరీక్షలు.

వయస్సు : 30—3—1979 నాటికి 21 ఏండ్లు పూర్తియై వుండవలెను. వయసును నిర్ధారణ చేయుటకై సూరాలు లీవింగ్ సర్టిఫికేటునుగాని, ఒక మెడికల్ సర్టిఫికేటునుగానీ దాఖలు పర్చవలెను. I వ తరగతిలో ప్రవేశమునకు అతడు II వ తరగతి బాయిలర్ అటెండెంటుల సర్టిఫికేటు దాఖలు పర్చవలెను.

సర్టిఫికేటు :— 2 వ తరగతి కాంపిటెన్సీ సర్టిఫికేటులో 500. చదరపు అడుగులకు తక్కువగాని, హీటింగ్ సర్ఫేసుగల బాయిలర్ యొక్క పూర్తి వర్కింగ్ చార్జిగా 2 ఏండ్లు తక్కువగాకుండా పనిచేసి యుండవలెను. లేదా ఒక ఇండస్ట్రియల్ లేదా టెక్నికల్ ఇన్‌స్టిట్యూషను అధికారి నుండి 3 ఏండ్లు శిక్షణ పొందియున్నట్లుగా అందులో ఒక ఏడాది కాలము మిల్లు లేదా ఫ్యాక్టరీయొక్క స్టీమ్ పవర్ ప్లాంటునందు లేదా ఇంజన్లు మరియు బాయిలర్లను మరమత్తుచేయు ఇంజనీరింగు వర్క్‌షాపు నందు అప్రెంటీసుగా పని చేసి యుండవలెను. దీనికి అదనంగా రెండవ తరగతి బాయిలర్ అటెండెంటు సర్టిఫికేటు గలిగివుండి 500 చదరపు అడుగుల హీటింగ్ సర్ఫేసుకు తగ్గకుండా గల బాయిలర్‌యొక్క వర్కింగు చార్జిగా కనీసం 1 ఏడాది పనిచేసి వుండాలి.

పరీక్ష రుసుము : రూ. 40—లు.

పరీక్ష రుసుమును లూఖా క్రింద గల హెడ్ అఫ్ అకౌంటునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మండల ఏదేని సబ్‌ట్రజరీనందు గాని, లేదా హైదరాబాద్ నందు గల స్టేట్ బ్యాంక్ అఫ్ హైదరాబాద్‌నందు గాని చెల్లించి, ఒరిజినల్ చలాను, టెస్టిమోనియల్స్, వయసు ఋజువు పత్రాలను దరఖాస్తునకు జతపర్చి చైర్మెను, బోర్డ్ అఫ్ ఎగ్జామినర్స్ అండ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ బాయిలర్స్, ఏ. పి. హైదరాబాద్ వారికి తేది 30 మార్చి, 1979 నాడు లేక అంతకుముందుగా పంపవలెను.

**Head of Account: "087—Labour & Employment; (15) — Fees for Inspection of Steam Boilers"**

పైన తెలిపిన తేది తరువాత ప్రవేశమునకు దరఖాస్తులు పరిశీలింపబడవు. ఎట్టి పరిస్థితుల యందును పరీక్ష రుసుము తిరిగి యివ్వబడదు. ఒకవేళ ఏ కారణం చేతనైనను దరఖాస్తు తిరస్కరింపబడిన యెడల అభ్యర్థి అర్హుడైనచో తరువాత పరీక్షకు పరీక్ష రుసుము చెల్లింప నవసరం లేకుండా ఉచితంగా పరీక్షకు అనుమతింపబడును. ప్రస్తుతంగల నిబంధన ప్రకారం ఇది చివరి పరీక్ష.

దరఖాస్తు ఫారం చైర్మన్, బోర్డు అఫ్ ఎగ్జామినర్స్ అండ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ బాయిలర్స్, ఏ. పి. హైదరాబాద్ వారి నుండి స్వంత చిరునామా గల కవరునకు 35 పైసల స్టాంపులు అంటించి ఏప్రిల్ 30 మార్చి 1979 నాడు లేక అంతకు ముందుగా పొందవచ్చును.

చైర్మెన్ బోర్డ్ అఫ్ ఎగ్జామినర్స్ &
చీఫ్ ఇన్‌స్పెక్టర్ అఫ్ బాయిలర్స్,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

DGIPR 173/Advt/79

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones : 36992, 35867

## ఢిల్లీలో బస్సు ఛార్జీల తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 : ముఖ్యంగా ఢిల్లీలో జరిగినటువంటి అత్యాచారాలు జరిగినట్లు చెప్పబడుతున్న సంఘటనలను కేంద్రం యు. పి. ప్రభుత్వం ప్రస్తావిస్తుందని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బుధవారం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

నాణ్యతలో బస్సు చార్జీలను తగ్గించాలని నిర్ణయం తీసుకోబడిందని ఆయన చెప్పారు.

బడ్జెటు సమావేశాలు సోమవారంనుండి ప్రారంభం కానున్నాయని, ప్రతిపక్షాలు ఎప్పటి లాగే విక్కులు కల్పించుకోవడానికి ప్రయత్నిస్తాయని కావున సభ్యులు క్రమశిక్షణతో, బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని ప్రధాని కోరారు.

అంతకుముందు కార్యవర్గం ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో విదేశీ సహాయ సహకారాలకు మార్గదర్శక సూత్రాలను సూచించడానికి ఉప సంఘాన్ని నియమించే అధికారాన్ని ప్రధానికి ఇచ్చింది.

## జేబుదొంగ పట్టివేత

కర్నూలు, ఫిబ్రవరి 18: ఈనెల 5న సంధ్యాం గోపాలయ్య అనేవ్యక్తి రాసినీస బాలీసు వసూళ్ళు చేసుకొని వెలుగోడు బస్సుస్టాండు వద్దకు వచ్చినప్పుడు అతని వద్దనున్నరు. 27 వేలు వెలుగోడుకి చెందిన బోయిళ్ళ రామకృష్ణారెడ్డి వలో ముగ్గురుతో కలిసి దొంగిలించాడు. కర్నూలు ఇన్‌స్పెక్టరు శ్రీ వి. జానకిరాం, సబ్‌ఇన్‌స్పెక్టరు రెడ్డయ్య తెలివి తేటలతో రామకృష్ణారెడ్డిని పట్టుకొని అతని వద్ద జిప్ బ్యాగ్‌లో ఉన్న రు. 3840లు. స్వాధీనం చేసుకున్నారు. మిగతా రూపాయలు మిగతా ముగ్గురు సమానంగా పంచుకొన్నారని రామకృష్ణారెడ్డి ఒప్పుకున్నారు.

## గాస్త్రో ఎంటరైటిస్ వ్యాధి

పెండ్లి విందులో కలుషితాహారం తిన్న వందమంది వ్యక్తులకు గాస్త్రో ఎంటరైటిస్ వ్యాధి పట్టుకొగా వారిలో 11 మందికి. వ్యాధి ముదరడం వల్ల ఆస్పత్రిలో చేర్చారు ఎవరికీ ప్రాణాపాయం లేదు.

గీతామందిర్‌లోని బాబ్రీరు త్రాగడం వల్ల ఈ వ్యాధి సోకిందని మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టరు జె. ఆంథోనిరెడ్డి చెప్పారు. రోగం వచ్చిన వారందరికీ వ్యాధి నిరోధక సుంకులు ఇన్నగం జరిగిందని, నూతి నీటిని శుభ్రపరచేసిని కూడా ఆయన పని, చెప్పారు. (స్వ.వి.)

కర్నూలు మునిసిపాలిటీ పాలు, టపుసు ప్లానింగ్ అధికారులు పథాని గృహాలను జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. ఎస్. హరిహరన్ ప్రారంభిస్తున్న చిత్రంలో కమిషనరు శ్రీ వై. పి. సుబ్బారావు, ఇంజనీరు టి. పుల్లారెడ్డి, హెల్తు ఆఫీసరు శ్రీ అంతోనిరెడ్డి ఉన్నారు.

## అనంతపురంలో ఆత్మవిశ్వాస సమీకరణ సంఘం ఏర్పాటు

అనంతపురం, ఫిబ్రవరి 19 : స్థానిక ఇంజనీరింగ్ కళాశాల పోను గ్రాడ్యుయేటు సెంటరు, స్థానిక కళాశాల సిబ్బంది కొందరు విద్యావిదులైన పటణ ప్రముఖులూ చేరి ఆత్మవిశ్వాస సమీకరణ సంఘాన్ని నిర్వరిచారు. నిత్య జీవనము పేదలను ఇతరులపై ఆధార పడకి, తమ కుటుంబములయందలి సామాన్య విషయములను తామే సరిదిద్దు కొన గల్గిన ఆత్మ విశ్వాసమును చేకూర్చుటయే ఈ సంఘముయొక్క లక్ష్యము. తమ గృహములలో హోమియోపతి వైద్యమును వెలకొల్పు కొనుటకు కావలసిన విజ్ఞానమును సంపాదించుకొనుటయే వీరు చేపట్టిన మొదటి పని. ఈ ఉద్యమములో సుమారు 50 మంది స్త్రీలు పురుషులు ప్రతి ఆదివారము సాయంత్రము తమ తమ కుటుంబ సభ్యులను సంభ నించు అత్యవసర పరిస్థితులను సరిదిద్దు కొనుటకు కావలసిన సూచనలు, మొదలైన విషయములను తెలిసికొనుచున్నారు. పి.జి. సెంటరు ఆంగ్లోపన్యాసకులు డా: సి. సుబ్బరావు సమావేశాన్ని ప్రారంభించారు. డా. లక్ష్మీ నారాయణ హోమియోపతి ఉపన్యాసములను ప్రారంభించారు. ఈ సంఘ నిర్మాత డా. జి. వి. చలపతి, హోమియోపతి వైద్యమును వాటి ఫలితమును వివరించిరి. శ్రీదా. కానూరి కరణం బడిన గ్రామములలోని ఇతర క్షయ్య వందన సమర్పణ చేశారు.

## విద్యుదీకరణ పథకాలు

అనంతపురం సూపరింటెండింగ్ ఇంజనీరు బి. వీరమని మూర్తి ఈ క్రింది విద్యుదీకరణ పథకములను గ్రామీణ విద్యుదీకరణ సంస్థ మంజూరు చేసినదనీ, త్వరలో పనులు ప్రారంభించ నున్నామనీ తెలియ చేశారు.

ధర్మవరం సబ్ డివిజన్ ఎస్. పి. ఎ. పథకము క్రింద పెనుగొండ తాలూకాలోని 6 గ్రామాలకు 420 నీడ్సు బావులకు కరెంటు సప్లయి చేస్తారు. మరో 165 ఇతర సర్వీసులు. దీని అంచనా రూ. 20.63 లక్షలు.

పెనుగొండ సబ్ డివిజను ఎస్. పి. ఎ. పథకము క్రింద 27 గ్రామములకు 36 మజరా గ్రామములకు విద్యుదీకరణ, 800 నీడ్సు బావులకు కరెంటు సప్లయి చేయుటకు 600 ఇతర సర్వీసులు ఇస్తారు. దీని విలువ రూ. 52.13 లక్షలు.

కూడేరు బ్లాకు ఎస్. పి. ఎ. పథకము క్రింద 11 గ్రామాలకు 24 విద్యుదీకరణ, 1800 నీడ్సు బావులకు కరెంటు సప్లయి చేయుటకు 600 ఇతర సర్వీసులు ఇస్తారు. దీని విలువ రూ. 52.13 లక్షలు.

కూడేరు బ్లాకు ఎస్. పి. ఎ. పథకము క్రింద 11 గ్రామాలకు 24 విద్యుదీకరణ, 1800 నీడ్సు బావులకు కరెంటు సప్లయి చేయుటకు 600 ఇతర సర్వీసులు ఇస్తారు. దీని విలువ రూ. 38.71 లక్షలు.

పెనుకొండ తాలూకా చలకూరు గ్రామంలో రైతు సేవా సహకార సంఘం వారు హరిజనులకు మంజూరు చేసిన ఎద్దులను జిల్లా కలెక్టరు శ్రీ టి. నారాయణ రెడ్డి పంచుతున్న దృశ్యం.

## కర్నూలు మున్సిపల్ ప్రసూతి కేంద్రంలో డాక్టర్ల కొరత

కర్నూలు ఫిబ్రవరి 18

కర్నూలు పురపాలక సంఘం ప్రసూతి కేంద్రంలో ఆయుర్వేద ఆసుపత్రులలో పని చేస్తున్న డాక్టర్లు ఎదవీ విరమణ చేసిన తరువాత వారి స్థానంలో కొత్త వారిని ఇంతవరకు నియమించలేదని, మిగిలిన సిబ్బందికి మామూలుగా వేతనాలు చెల్లిస్తూన్నారని, దీని వలన ప్రజలకు చాల ఇబ్బందిగా వున్నదని, మాజీ శాసనసభ్యుడు శ్రీ పి. రహమాన్‌ఖాన్, కర్నూలు జిల్లా కాంగ్రెసు (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ మహమ్మద్ గౌసు రాష్ట్ర దేశీయ వైద్యశాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారికి సమర్పించిన వినతిపత్రంలో తెలియజేశారు.

"ప్రసూతి కేంద్రంలో సంవత్సరం నుండి ఆయుర్వేద ఆసుపత్రిలో మూడు సంవత్సరాల నుండి డాక్టర్లు నియామకం పురపాలక సంఘం నియమించలేదని" వారు ఆరోపించారు. అంటే పురపాలక సంఘం ప్రజల నుండి మామూలుగానే పన్నులు వసూలు చేస్తారని కూడా వారు మంత్రికి తెలియజేశారు.

"కర్నూలు జిల్లాలో "ఏమీలేని అత్యవసర చికిత్సా కేంద్రము" ఏర్పాటు చేయాలని" జిల్లా ప్రభుత్వ డ్రైవర్లు ఆటోడ్రైవర్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కే. నన్ను రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కె. బి. విరపప్పకు సమర్పించిన వినతిపత్రంలో సూచించారు.

రాయలసీమ ప్రాంతాలలో వాహనాల ప్రమాదాలు సాధారణంగా జరుగుతూ ఉండటం వల్ల ఎముకలు విరిగిన వారికి చికిత్స చేసే సదుపాయం కర్నూలు జిల్లాలో ఈ చికిత్సా కేంద్రాన్ని స్థాపించాలని", శ్రీ దీనిని కోరారు.

కర్నూలు జిల్లా ధ్యాలు తెగల సహకార సేవా సంఘాల ద్వారా 1976 నుంచి ఇప్పటివరకు దాదాపు రు. 1.62 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లాలోని 7,500 బలహీనవర్గాల కుటుంబాలకు, జిల్లా దళాల తెగల జిల్లా సహకార సేవా సంఘాల ద్వారా ఈ ఋణ సహాయం అందజేశామని కార్యనిర్వాహణాధికారి శ్రీ మధుసూదనరావు తెలిపారు.

ఈ సేవా సంస్థ ఇంతవరకు 3 వేల కుటుంబాలకు రు. 61 కోట్లు 48 లక్షలు మంజూరుచేసింది. అందులో ఈ సంవత్సరం 620 కుటుంబాలకు 20 లక్షల లు మంజూరుచేశారు. ధ్యాలు తెగలకు చెందిన 320 కుటుంబాలకు రు. 8 లక్షల 10 వేల మంజూరు చేశారు.

### ఆత్మకూరు

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకాలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి ట్యూనిస్ శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఆత్మకూరు గెస్ట్ హౌస్‌కు వచ్చినప్పుడు పి యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు, శ్రీ ఎం. అబ్దుల్ రవూఫ్, శ్రీ జడ్. వాగార్థనరావు, శ్రీ ఎం. దేవిశాయణి, శ్రీ జాగర్లపూడి రాజారావు, శ్రీ శేఖరరెడ్డి తదితర ప్రముఖులు ఆయనకు స్వాగతం చెప్పారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభకు తాలూకా కాంగ్రెస్ (ఐ) వారుసభలు శ్రీ వెన్న రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రసంగించారు. మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ దేవిశాయణి ప్రభృతులు ప్రసంగించారు.

### గోపాలపురంలో కుట్టుమిషను కేంద్రం

హుజూరాబాదు తాలూకా గోపాలపురం గ్రామంలో స్థానిక శైవ్ల క్లబ్బు ఆధ్వర్యంలో నెలకొల్పబడిన కుట్టు కేంద్రాన్ని జిల్లా శైవ్ల గవర్నరు డాక్టరు ఎల్. శాస్త్రి ప్రారంభించారు. స్థానిక ఆంధ్ర బాంకునే మంజూరు చేయబడిన రు. 30,000 ల విలువైన మిషిన్లు 10 మంది బలహీన వర్గాల వారికి కూడ ఆయన పంపిణీ చేశారు. వివిధ కార్యక్రమాల నిమిత్తమై లుంబవరకు గోపాలపుర గ్రామవాసులకు రు. 50,000 లన్నీ పంచినట్లుగా ఆంధ్ర బాంకు మేనేజరు శ్రీ శ్యాంప్రసాద్ తెలియజేశారు. స్థానిక శైవ్ల క్లబ్బు అధ్యక్షులు శ్రీ సి. హెచ్. సత్యనారాయణ ప్రసాద్, అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ క్రొత్త వెంకటేశ్వర్లు నివేదిక సమర్పించారు.

పరోజన పాఠశాల విద్యార్థులను నిర్వహించబడిన ఆటలపోటీలలోని విజేతలకు శ్రీ ధాన్యార్ రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు.

## కే. గో. జిల్లా కే. ఐ. త. మహాసభ వినతి

## పెడ్యూల్డు కులాలతో సమానంగా సౌకర్యాలు

(స్వకీయ విలేఖరి)

తిరువూరు, ఫిబ్రవరి 18 : పెడ్యూల్డు కులాలు, తెగలను కల్పిస్తున్న అన్ని విధాల సౌకర్యాలు వెనుకబడిన తరగతుల వారికి కల్పించాలని 1980తో ముగియనున్న రిజర్వేషన్లను మరో 20 సంవత్సరాలు పొడిగించాలని, పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడిన తరగతుల సమాఖ్య నిన్న ఇక్కడ తీర్మానించింది.

ప్రస్తుతం నిలిపివేయబడిన ప్రమోషన్ రిజర్వేషన్లను కొనసాగించాలని, స్థానిక సంస్థలలో 40 శాతం స్థానాలు వెనుకబడిన తరగతుల వారికి కేటాయించాలని సమాఖ్య తీర్మానించింది.

నిన్న సాయంత్రం ఇక్కడ ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన సమాఖ్య పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నీలం చార్లెస్ ప్రారంభోత్సవం చేస్తూ, వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి చెన్నారెడ్డి ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పు జరగాలనే లక్ష్యంతో ఈ సమాఖ్య ఏర్పాటుచేయబడినదన్నారు.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. ఎస్. పి. ప్రసాదరావు అధ్యక్షత వహిస్తూ, ఈ సమావేశంలో చేసే తీర్మానాలు రాష్ట్రప్రభుత్వం పరిశీలించి అమలుపరచగలదని హామీ ఇచ్చారు.

సమాఖ్య ఏర్పాటుకు సహకరించిన ఆంధ్రరాష్ట్ర సమాఖ్యలకు అభినందనలు అర్పించారు. తొలుత వెనుకబడిన తరగతుల సంఘం అధ్యక్షుడు, అసెంబ్లీ చీఫ్ విప్ శ్రీ తన్నీరు యాదవ్ క్రమంగిస్తూ, వెనుకబడిన తరగతుల వారికి ఉద్యోగ పరంగా అయిన రక్షణ కల్పించకపోతే ఉత్తరాదిన వచ్చిన ఉద్యమం రాగల ప్రమాదం ఉన్నదని అన్నారు.

మంత్రి శ్రీ పీరమాహమ్మద్ మాట్లాడుతూ యిక ప్రభుత్వ ప్రారంభిస్తూ, వెనుకబడిన తరగతుల ప్రయోజనాల కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ ప్రసంగిస్తూ, బలహీనవర్గాల వారికి ఎందరు వ్యతిరేకించినా రాబోవు పంచాయితీ ఎన్నికలలో తగినన్ని స్థానాలు కల్పించబడినవన్నారు.

తొలుత కలెక్టరు శ్రీ ఎం. నాగతులసీదాస్ స్వాగతం పలికారు. ఎం. ఎల్. ఏ. ఐ శ్రీయుతులు ఎన్. ఎస్. ప్రకాశరావు, కె. అప్పారావు, తాడేపల్లి సుబ్బయ్య, బి. వర్మయ్య, ఉప్పుల వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఎం. ఎల్. ఏ. శ్రీ కోట భాస్కరావు ఎన్నికయిన సందర్భంగా సభ ప్రారంభించారు. ఎం. ఎల్. ఏ. శ్రీ గడ్డె వెంకటేశ్వరరావు సావనీర్‌ను ఆవిష్కరించారు. పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రవ పుత్ర వాగభూషణం వివిధ రంగాలలో విప్లవాత్మకులైన వెనుకబడిన తరగతుల వారిని అర్జునరావు సత్కరించారు.

పినిరంగనాథి చెందిన శ్రీమతి రాజమలోచన, కుమారి కాంచన, కుమారి గీత, దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు, పోస్టుమాస్టరు శ్రీ అల్లు రామలింగయ్య ప్రసంగించారు. కవ్వులపండుగగా జరిగిన ఈ మహాసభ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ చార్లెస్ కష్టపడి వరుగా నిర్వహించబడింది. కొందరు భగ్నం చేయడానికి ఆడుగుగడుగునా యత్నించినా విజయవంతంగా జరిగింది.

## భీమవరం సభలో శ్రీ నరసప్ప ప్రకటన

## ఉగాదినాటికి ఏలూరులో పారిశ్రామిక కేంద్రం

(స్వకీయ విలేఖరి)

భీమవరం, ఫిబ్రవరి 19 : భీమవరంలో రు. 11 లక్షలతో మాతృసంగా నిర్మించబడిన ఎథనా పెక్ పోస్టాఫీసు భవనాలికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య ఎగుమతులు, పంచదార, లక్షు పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కె. బి. నరసప్ప నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ, పూర్వకాలంలో పోస్ట్ మాస్టర్ అంటే ఎవరితో పట్టని వ్యక్తి. కాని, ఈనాటికీ పల్లెలలో కూడా పోస్ట్ మాస్టర్ వృత్తిని పార్ట్ టైం జాబ్‌గా తీసికొని అతి స్వల్పమైన జీతంతో బిగుతుగా పనిచేస్తున్నారని, అటువంటి మంచి తనాన్నిపరకు తంతి తపాలా శాఖవారు చాలా బిగుతుగా పని చేస్తున్నారని తంతి తపాలా శాఖలో చాలా చైతన్యం వచ్చింది. ప్రజల అవసరం గుర్తించి కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో స్వంత భవనాలు నిర్మించుకొంటున్నారని, ఇది చాలా సంతోషకరమయినదనీ అన్నారు. ప్రజల జీవితంలో తంతి తపాలా శాఖ ఒక భాగమైపోయింది. ఇక్కడ నిర్మించిన ఈ భవనం ప్రక్కనే రు. 15 లక్షల ఖర్చుతో కొత్తగా పెలిపోన్ ఎక్స్ఛేంజ్ భవనాన్ని నిర్మిస్తున్నారు. అది పూర్తి అయిన వెంటనే ఈ పట్టణ ప్రజలకు ఎస్. టి. డి. నో డిలే సర్వీసు వంటి సౌకర్యాలు సిద్ధమగునని ఆయన చెప్పారు.

చాంబర్ ఆఫ్ కామర్సువారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఈ పట్టణానికి పారిశ్రామిక వాటిక కావాలని కోరారని, లోగడనే సహకార పారిశ్రామిక వాటిక గురించి 16 ఎకరాలు స్వాధీనం చేసుకొన్నారని, ప్రభుత్వం వారి మాతృ పథకం ప్రకారం ప్రతి తాలూకాలోను ఒక పారిశ్రామిక వాటిక పెట్టాలని ఆలోచిస్తున్నామని, ఈ పథకం ప్రకారం వచ్చే ఉగాదినాటికి ఏలూరులో జిల్లా పారిశ్రామిక కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉద్దేశం పరిశ్రమల వికేంద్రీకరణ ప్రజలకు పరిశ్రమలు గురించి చెప్పుటకుగానూ వికేంద్రీకరణ చేస్తున్నామని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వర్కిల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీ పాల్‌రాజ్ అధ్యక్షోపన్యాసంలో ఇటీవల ప్రభుత్వంవారు భవనాలు కట్టుటపై నిషేధాన్ని తొలగించినందుకు అభినందిస్తూ, 5వ పంచవర్ష ప్రణాళికలో తంతి తపాలా శాఖ భవనాలకు రు. 26 కోట్లు కేటాయించబడిందని, ఇందులో రు. 15.50 కోట్లు తపాలా శాఖ సిబ్బంది వసతికి ఖర్చు పెట్టుటకు కేటాయించబడిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో తంతి తపాలా శాఖ బాగా పనిచేస్తున్నదని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 59 పెద్ద పోస్టాఫీసులకు 47 అద్దె సొంత భవనాలలో ఉన్నాయని, ఈ భవనంలో ఆ సంఖ్య 48కి పెరిగిందని అంటూ, తంతి తపాలా భవనాల నిర్మాణానికి ఆయా పట్టణాలలో ఆయా స్థలాలు ఖర్చు సంబంధంగా ప్రజలను కోరారు. తణుకులో ఈ కార్యాలయంలో క్రొత్త పోస్టాఫీసును మార్చి 15వ తేదీ నుండి ప్రారంభిస్తామని, పోస్టాఫీసు పెంబర్లు కూడా అదే తేదీ నుండి ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

సభలో శ్రీయుతులు వండూరి సుబ్బేశ్వరరావు, తటవర్తి వెంకటరత్నం (మంత్రి), జి. ఎస్. రాంభట్టరాజు, పలూరి త్రివిక్రమం పాల్గొనగా పోస్టుమాస్టరు జనరల్ శ్రీ ఎల్. ఎల్. రావు, మహారాష్ట్ర పోస్టు ఆఫీసు, భీమవరం డివిజన్, తంతి తపాలా శాఖవారు సాధించిన పురోగతిని వివరించారు.

## డా॥ ఎమ్. ఎల్. షహారే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : ప్రస్తుత భారత వ్యవసాయం సరిశోధన మండలిలో వ్యవసాయశాస్త్రవేత్తల నియామక బోర్డు చైర్మన్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎం. ఎల్. షహారేను యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్‌గా నియమించారు.


భారత దేశపు అతి పెద్ద నిధి అన్వేషణలో చేరండి - సొమ్ము వాపసు హామీ మరియు అత్యద్భుత బహుమతులు గెలుపొందే అవకాశాలు కూడా!!

మూడేవి గ్రూపు పనిచేసే విధానం ఇదిగో చూడండి!!

మీ బహుమతులివిగో చూడండి!!

★ రు.1,00,000 బహుమతులు 6
★ రు. 50,000 బహుమతులు 1
★ రు. 25,000 బహుమతులు 4
★ రు. 15,000 బహుమతులు 2
★ రు. 10,000 బహుమతులు 4
★ రు. 5,000 బహుమతులు 4

మీరు పంపిన బహుమతి గెలుపొందని పక్షంలో ప్రత్యేకబోనసుగా రు.250/- కలిపి మీ సొమ్ము వాపసుపొందుతారు.

ఈ అద్భుత అవకాశాన్ని జారవిడువకండి. నేడే చేరండి !

మొదటి డ్రా మార్చి 30 1979న.

పరిమిత సభ్యత్వం మాత్రమే నమోదు కావలసి ఉంది.

ఉచిత దరఖాస్తుఫారం-పథకం సాహిత్యం-ఏజంటుకమీషన్‌ఫారం వగైరాలకు మీ సమీప ఏజెంటు లేదా సమీపంలోని మా బ్రాంచీలకు లేదా దిగువవారిని సంప్రతించండి / వ్రాయండి.

For more details contact or write to
GUJARAT SAVINGS

Bank 8-1-73/A Kothwari Building Basemt Road, Opp. Taj Hotel HYDERABAD. Tel: 57406
Gandhi Bldg. Kothwari Building Basemt Road, VIJAYAWADA. Tel: 72182.
Dr. S.N. Sarma Building, Rani Hat, CUTTAC

# అనంతపురం పి. జి. సెంటర్ దుస్థితి: సరిదిద్దకపోతే నిరాహారదీక్ష: ఎల్లప్ప

అనంతపురం, ఫిబ్రవరి 19: అనంతపురం పి. జి. సెంటర్ ఎస్సీ స్టూడెంట్స్ సభ్యులు, మరి కొంత మంది విద్యార్థులు శ్రీ ఎం. ఎల్లప్ప శుక్రవారం ప్రకటన చేశారు.

"అనంతపురం పి. జి. కేంద్రం ఏడేళ్ల నుండి రోజురోజుకూ దిగజారిపోతున్నట్లుంది. అధ్యాపకులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అసంతృప్తితో మగ్గిపోతున్నారు. అతి కొద్దిమంది చెప్పుచేతలకు లొంగిన కేంద్రం డైరెక్టర్ అందర్నీ ప్రత్యక్షంగా నూ, పరోక్షంగానూ ఆ పని చేస్తూ వస్తున్నారు. విద్యా విషయంలోనూ, అర్థిక విషయంలోనూ, పరిపాలనా విషయంలోనూ చెప్పుతోచని అవకతవకలు అనుసరిస్తున్నారు. ఇంతకుముందు, అంటే మంచి ప్రజా ప్రతినిధులైన ఎం. ఎల్. ఏ.లు అన్నివిషయాలను—ముఖ్యంగా పరిపాలనలో జరిగే అవినీతి, తప్పుడు పద్ధతులు, విద్యావిషయక యథేచ్ఛా ప్రవర్తన మంచి వాటిని పూర్తి గుర్తిస్తూ ప్రభుత్వానికి విన్నవించారు. ఆ విధమైన ఒక పరిణామ మైనప్పటికీ కూడా నోరుమెదపకుండా పోయింది. కాకు పేరుగా 28—12—1978న పరిపాలన శాఖ